వెల కట్టలేని
మీ ఆనందానికి
15 రూపాయలు
ఓ లెక్కేనంటారా?

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

జూన్-2013

₹15/-






ఆడింది చాలుగానీ
ఇక లోపలికొచ్చి
కూర్చోనానిగా!!



సినిమాలో చెప్పినమాట వినని భర్తని
భార్య చితగ్గొట్టే సీన్ అదిరింది గదండీ!!

అట్ట హాసం




ధోకా కోక మందిర్
బంపర్ శారీ ఎక్స్చేంజ్ మేళా
మీ పాత చీర
ఏ కండిషన్లో ఉన్నా
ఏ ధరది అయినా
తీసుకురండి
ఎక్చేంజ్‌లో
కొత్తచీర 600కే
తీసుకు వెళ్ళండి!
స్టాకు వున్నంత వరకే!
నిజానికి ఎక్చేంజ్
లేకుండా కూడా
దాని అసలు ధర
ఆరొందలే!!



అసలు డబ్బు బంగారం బాంకుల్లో
దాచేస్తే మేమెలా బతుకు తామో
ఆలోచించరా మీరు!?




ఫస్టాఫ్ పరమ
చెత్తగా వుందట
సెకండాఫ్ కంటే
ఫస్టాఫే బెటరట!!
ప్రేమ పాపులు



చికెన్ బిర్యానీ తెప్పించుకుని
ఒక్కడే లాగించేస్తున్నాడ్
ఇదేనాగురూ ఫ్రెండ్లీపోలీసంటే
పోలీస్ స్టేషన్





పావలాకో నవ్వు!

హాస్యానందంలో ప్రచురించబడిన
49 మంది కార్టూనిస్టుల **245** కార్టూన్ల సంకలనం...
తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా విడుదలైంది!
వివరాలకై సంప్రదించండి– **9 8 4 9 6 3 0 6 3 7**

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

జూన్-2013

Publisher&Editor	:	Ramu.P
Associate Editor	:	Sudharani.P
Cartoon Editor	:	A.V.M
Well Wishers	:	Tanikella Bharani Jaydev Mallik
Full'Pillar	:	Bnim
Designing	:	Creative Graphix
Creative Team	:	Tumbali Sivaji T.Chandra Sekhar Rampa Surya Dubey P.V.Narayana Ramsheshu P.Priyatham Mallikarjun.U
Helper	:	Raviteja.S
Address	:	HASYANANDAM, #8-215/4, Near Ramalayam, Po:YERRABALEM Pin 522 503, Mangalagiri Mandal, Guntur dist.
Ph	:	9849630637

email: hasyanandam @yahoo.com

Hyderabad & Telangana Marketing: Charminar News Agency,
1-6-176/1, M.G.Road,
Khandoji Bazar,
Secunderabad-3.
Ph:9346515813

And : Shams News Agency,
Abids, Hyderabad.
Ph:040-30680840/41



హాయ్... సానందంగా...

హాస్యానందం ఆప్తులకు,అభిమానులకు... హాస్యాభివందనాలు.

తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం విజయవంతం చేసిన మా శ్రేయోభిలాషులకు,కార్టూనిస్ట్ మిత్రులకు, కృతజ్ఞతలు.

స్కూళ్లు తెరిచారు... చదువు'కొనటం' మొదలయింది. పిల్లలు... వారివెంట పెద్దల పరుగులు.

పాపం మూడుసంవత్సరాలకే బాల్యానికి బై బై చెప్పేసి బుల్లి బుల్లి అడుగులతో భుజాన బ్యాగ్ తగిలించుకుని స్కూల్ కెళుతున్న పిల్లలను చూస్తే ఎంత ముచ్చటగా కన్పిస్తుంటారో.... మరోవైపు ఆలోచిస్తే అంతగా 'అయ్యో పాపం' అన్పిస్తుంది. 'ఇప్పట్నుంచే డబ్బు సంపాదించడానికి నేర్చుకునే విద్యకోసం పెట్టే పరుగు ఎప్పటికి ఆగుతుందోనని....'


తల్లి దండ్రుల భావాలు మారాలి... పిల్లలు హాయిగా... ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పించాలి. ఎల్‌కెజీ నుంచే ర్యాంక్‌ల కోసం పిల్లలకు పెట్టే హింస మానాలి. పిల్లలు వాళ్ళంతట వాళ్ళు ఆలోచించుకునే స్వేచ్ఛనిస్తూనే... మంచి మార్గదర్శకులుగా తల్లిదండ్రులు మారాలి.


చదువు డబ్బు సంపాదించుకునేందుకు మార్గమేనని కాకుండా జ్ఞానం సంపాదించుకునేందుకు ముఖ్యమని పిల్లల మనస్తత్వం ఎదిగేలా... మన భావి భారత పౌరులు ఎదగాలి!

అందరూ కలసిమెలసి... హాయిగా...
ఆనందంగా...ఆరోగ్యంగా... వుండాలని కోరుకుంటూ...

-రాము.పి
(ఎడిటర్)

Smile in Every Page... Satisfaction in Every Smile











అట్టహాసిని: సమంత

ఎక్కడ ఏ నవ్వులున్నాయో....

కార్టూన్లు...

మన జనాలు




తెలుగు పాఠకులకు సుపరిచితులు...
చిత్రకారులుగా... కార్టూనిస్ట్‌గా తనదైన శైలిలో
పాఠకుల మనసులపై ముద్ర వేసుకున్న
అచ్చ తెలుగు కళాకారులు-బాలి!
ఆయన కుంచెల విన్యాసాలను
హాస్యానందం జులై సంచికలో ఆవిష్కరిస్తోంది.
బీ రెడీ!
బాలి గారిని మీరు అభినందించాలంటే...
ఓ కార్డో... మెయిలో పోస్ట్ చేయండి!



రీ సౌండ్....

వేడి వేడి వేసవిని నవ్వుల వేసవిగా మార్చేసిన మా హాస్యానందంకు మా హృదయపూర్వక అభినందనలు. కథలు, కార్టూన్లు వేటికవే పోటీ పడుతూ మా వేసవి తాపాన్ని తగ్గించాయి. ఈ సంచికలో ప్రారంభమయిన డాక్టర్ సుదర్శనం గారి జవాబులు కూడా పన్నిటి జల్లులా మారాయి. ముఖచిత్రం దగ్గర్నుంచి 48 పేజీలలో మీరు చూపించిన శ్రద్ధ అభినందనీయం!

-ఆర్. మీనాక్షి, హైదరాబాద్

మే హాస్యానందం సింప్లీ సూపర్బ్! ముఖచిత్రం ఎంత కూల్‌గా ఉందో లోపలి కథలు కార్టూన్లు అదే కూల్‌ని కంటిన్యూ చేస్తూ పూర్తిగా మా పదిహేను రూపాయలకు న్యాయం చేకూర్చింది. థ్యాంక్యూ!

-జి.కె.బాలాజి,నెల్లూరు

హాస్యానందం మరో ప్రత్యేక సంచిక రూపొందించి మరోసారి మా మనసుల్ని దోచుకుంది! సమ్మర్ స్పెషల్ నిజంగా స్పెషల్‌గా ఉండి... స్పెషల్ ఆనందాన్ని పంచిపెట్టింది. ఇందులో మొదలయిన గుండు సుదర్శనం గారి జవాబులు కొన్ని ఎంతగా నవ్వించాయో... మరికొన్ని అంతగా ఆలోచింపజేసాయి. నవ్వు వెనకాల ఆలోచనా కూడా ఉండాలన్న ఆయన సమయస్ఫూర్తికి మా అభినందనలు. ఇంత మంచి శీర్షిక మొదలెట్టిన హాస్యానందంకు మా హృదయపూర్వక అభినందనలు.

-టి.ఎస్.మురళీధర్,విశాఖపట్టణం

హాస్యానందం మే సంచికలో మధ్య పేజీల్లో ప్రచురించిన 'ఎండాకాలం సీజన్‌గాళ్ళు' బిట్లు గమ్మత్తుగా ఉండి మా ఇంటిల్లి పాదిని ఎంతగానో అలరించాయి. ఈ రచయితదే మొదలైన కొత్త సీరియల్ ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం. పత్రికని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్న మీ కృషికి మా అభినందనలు! హాస్యం ఎంత మోతాదులో ఉంటే అది ఆనందంగా మారుతుందో మీకు కచ్చితంగా తెలుసని నేను భావిస్తున్నాను. ఇందులో ప్రచురించే కథలు... కార్టూన్లు చదువుతుంటే అర్థమవుతోంది. హేట్సాఫ్ టు హాస్యానందం క్రియేటివ్ టీం!

-ఎ.రమాదేవి,కొత్తగూడెం


వేడి ఎండలనుంచి ఉపశమనమిచ్చింది మే హాస్యానందం. ఒక సబ్జెక్ట్ మీద మీరు ప్రచురించిన కార్టూన్లు... కథలు అన్నీ బావున్నాయి. రచయితలకు, కార్టూనిస్ట్‌లకు మా అభినందనలు. కార్టూన్ పోటీలో ప్రథమ బహుమతి పొందిన కార్టూనిస్ట్‌కి మా అభినందనలు. ఈ రోజు తెలుగు భాషని చేరుకోవాలంటే ఎన్ని ఇంగ్లీష్ గోడలుదాటాలో కళ్ళకు కట్టినట్లు చూపించారు.

-కె.రవీంద్రబాబు,ఖమ్మం

హాస్యానందం మే ప్రత్యేక సంచిక చాలా బాగుంది. ముఖ్యంగా మల్లిక్‌గారి 'నీళ్ళ ట్యాంకరొచ్చింది....' కథ సింప్లీ సూపర్బ్. ఈ సంచికలో ప్రచురించిన కార్టూన్లన్నీ చాలా బావున్నాయి. పెళ్ళిఫొటో సీరియల్ ఆసక్తిగా చదివిస్తోంది. ఈ సంచికలోనే మొదలైన 'ఫన్ పంచ్' కథ వెరైటీగా ఉంది. హాస్యానందంలో కథలకు వేసే బొమ్మలు కూడా ముచ్చటగా ఉంటున్నాయి. పత్రిక పట్ల మీరు తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయం. చివరి పేజీలో సంబరాలకు పిల్లలు వేసిన వేషాలు ప్రచురించి మీరు ఎంత డిఫరెంట్‌గా ఆలోచిస్తారో ఋజువు చేసారు. హాస్యానందం కలకాలం ఇలానే వెలువడాలని మా ఆకాంక్ష!

-జి.భార్గవి,రాజమండ్రి


కొంటె ప్రశ్నలకు-
ప్రముఖ హాస్య నటులు
సుదర్శనం
తుంటరి జవాబులు





✦ మీరు పని రాక్షసులా?

పనిలేని రాక్షసుణ్ణిమాత్రం కాదు!



✦ మీకు గుండె ధైర్యం ఎక్కువ?

'గుండు' ధైర్యం ఎక్కువ!



✦ మీరు సభల్లో తీయగా మాట్లాడుతారు గదా? 'కాంప్లిమెంట్స్' ఏమైనా వచ్చాయా?

కంప్లైంట్ వచ్చింది -సుగర్!

✦ రొమాంటిక్ సీన్లు ఉన్న పాత్రలేమైనా చేస్తారా?

'రుమాటిక్' పెయిన్ లేకుండా చూసుకో వలసిన టైంలో 'ఆ' ఫీల్‌ఉన్న పాత్ర లెందుకులెండి!

✦ 'గుండు' సుదర్శనం అన్న పేరు ఎలా వచ్చింది?

'విశ్వ విఖ్యాత హాస్య నట ధురీనా' బిరుదెలా వచ్చింది అన్న రేంజ్‌లో అడిగారేంటండీ బాబూ... గుండుంది కాబట్టి!

✦ గుండు హనుమంతురావుకి, మీకేమైనా రిలేషన్‌షిప్ ఉందా?

అది ఆయన ఇంటి పేరు... ఇది నా వంటి పేరు!



✦ మీరు డాక్టరేట్ తెచ్చు కున్నారా?

పుచ్చుకున్నాను!

✦ నిల్చొని నీరు తగడం మంచిదా?... పరుగెత్తి పాలు తాగడం మంచిదా?

పడుకొని పెప్సీ తాగడం మంచిది.



✦ గుండు మీ కెరీర్‌కి 'యేడ్' అయిందా?

అయింది! అది నా కెరీర్‌కి ఓ పెద్ద 'యాడ్'!

✦ మీరు 'మద్య' తరగతా?

ఒత్తు పెట్టండి మహాను'బావ'

✦ బిల్డప్‌లు లేవా?

బిల్డింగ్‌లు లేవు.... అప్పులూ లేవు!

నవ్వుల పండుగ
తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం!

తొలితెలుగు కార్టూనిస్టు శ్రీ తలిశెట్టి రామారావు జయంతి, మే 20 వ తేదీన తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం.

'సమైక్య భారతి' ఆధ్వర్యంలో 'హాస్యానందం' నిర్వహించిన ఈ పండుగ ఆసాంతం ఆహ్లాదకరంగాహైదరాబాదులోని రవీంద్రభారతి (కాన్ఫరెన్సుహాలు) లో ఉత్సాహంగా, పండుగ వాతావరణంలో జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన సభకి శ్రీ కె.వి. రమణాచారి (రిటైర్డు ఐ.ఏ.ఎస్), ప్రముఖ నటులు, రచయిత శ్రీ తణికెళ్ళ భరణి, శ్రీ బాలి, శ్రీ రామకృష్ణ, శ్రీ ఆర్.కె. గోనెల, శ్రీ శ్రీనివాస్ (మిమిక్రీ ఫేం), శ్రీ శంకు,శ్రీ సత్యమూర్తి, శ్రీ ముల్లంగి రమణారెడ్డి గార్లు వేదికను అలంకరించారు.

తన అధ్యక్షోపన్యాసంలో శ్రీ కె.వి.రమణాచారి, శ్రీ తలిశెట్టి రామారావు గారి వ్యక్తిత్వాన్ని కొనియాడారు.

"70 సంవత్సరాల క్రితం తలిశెట్టి వారు చేసిన మార్గదర్శక సూత్రాలు ఈనాటికీ పనికొస్తాయి" అన్నారు.

లోకంలో దురాచారాలను ఎత్తిచూపటం కార్టూనిస్టుల బాధ్యత. అయితే అవి అసహ్యం, అశ్లీలం, వెగటు కలుగజేయడం తగదు" అని తలిశెట్టి వ్రాసిన "కానీ.... ఒక మనవి" వ్యాసంలో వాక్యాల్ని శ్రీ రమణాచారి గుర్తు చేశారు. శ్రీ తలిశెట్టి వేసిన కార్టూన్లను, వ్యాసాలనూ వెలికి తీసి - వాటిని ముద్రించి, అందించి - కార్టూనిస్టులకే కాక తెలుగు ప్రజకు మహోపకారం చేసిన శ్రీ ముల్లంగి వెంకట రమణా రెడ్డి గార్ని సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య శ్రీ రమణాచారి అభినందించారు.

ప్రముఖ నటుడు, రచయిత శ్రీ తణికెళ్ళ భరణి మాట్లాడుతూ "తలిశెట్టి వారి పుట్టిన రోజున తెలుగు కార్టూనిస్టు దినోత్సవంగా జరుపుకోవడం ముదావహం అంటూ గత సంవత్సరం ఇదే రోజు జరిగిన సభలో తను పాల్గొన్న సంగతి నెమరువేసుకున్నారు". కార్టూనిస్టులతో, తనకున్న అనుబంధాన్ని శ్రీ భరణి వివరించారు.

ఈ సందర్భంగా శ్రీ తలిశెట్టి రామారావు గారు వ్రాసిన 12 వ్యాసాల సంపుటి 'భారతీయ చిత్రకళ' పుస్తకాన్ని శ్రీ తణికెళ్ళ భరణి ఆవిష్కరించారు.

హాస్యానందం పత్రికలో ప్రచురించబడిన కార్టూనిస్ట్‌ల పరిచయం, వారి కార్టూన్లుతో రూపొందించిన పుస్తకం **'హాస్యానందాలు'** (49 కార్టూనిస్టుల కార్టూన్ల సంకలనం) శ్రీ కె.వి. రమణాచారి ఆవిష్కరించారు. తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన ఈ పుస్తకం అందరి ప్రశంసలు పొందింది.

హాస్యానందం, ఆం.ప్ర.క్రోక్విల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన కార్టూన్ పోటీలలో విజేతలైన వారికి శ్రీ భరణి చేతుల మీదుగా బహుమతులు అందజేయబడ్డాయి.

ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన శ్రీ శంకు తన ప్రసంగంలో పోటీలకు ఎంట్రీలను పంపిన వారందరినీ అభినందించారు. అందిన కార్టూన్లన్నీ ప్రచురణ యోగ్యం, బహుమతులకి అర్హత కలిగినవే అంటూ- "వ్యంగ్య చిత్తరువులు దేశకాల పరిస్థితులను ప్రతిబింబించే విధంగా ఉండాలి" అని ఆశించిన తలిశెట్టి వారి మాటలకు పెద్ద పీట వేస్తూనే





కార్టూనిస్టు దినోత్సవపు గీతం ......

రచన : ఉషరాజవరం

ఇది కార్టూనిస్టు పండుగ, ఇక హాస్యపు జల్లు మెండు గ
నవ్వు పంట పండగా ఆనందాలే గుండె నిండగా ॥కార్టూ॥
చిరాకు పరాకు ఒక వైపు, ఉరుకులు పరుగులు ఒక వైపు
కారాల్ మిరియాల్ ఒక వైపు, మనిషి వెళ్ళేది ఎటు వైపు?
చిట పట కోపాల్ చిర్రు బుర్రులు చురక మాట బల్ చుర కత్తులు
విసిగి వేసారు మూతి విరుపును విసిరి వేస్తారు కార్టూనిస్టులు
ఇక విరిసెను నవ్వుల పువ్వులు ॥కార్టూ॥
వేసవి ఎండ తాపము గజ గజ వణికించే చూడుము
కుంభ వృష్టులు,పెను తుఫానులు మరి ప్రకృతి బీభత్సాలు
ఎన్నిటితోనో సతమతమయ్యే సగటు మనిషికి నేస్తాం
మన కార్టూనిస్టు కార్టూన్లు ॥కార్టూ॥
ఎండల్లోనా చల్లదనం... చలిలో చక్కని వెచ్చదనం
వానను అడ్డే చత్రము... ఏవంటే మన కార్టూన్లు
మనసు నిండుగా, బహు పసందుగా
కనువిందుగా ఉండేవి కలకాలం కమ్మగ నవ్వించేవి
ఏవంటే మన కార్టూన్లు, ఏవంటే మన కార్టూన్లు ॥కార్టూ॥

బహుమతులకు ఎంపిక చేశాం" అన్నారు.

ఈ కార్టూనిస్టు పండుగలో మరో ముఖ్య ఘట్టం – అభినందన సత్కారం. ఆం.ప్ర. ప్రభుత్వం ద్వారా కళారత్నగా గౌరవం పొందిన ప్రముఖ కార్టూనిస్టు, చిత్రకారులు శ్రీ బాలి గార్కి హాస్యానందం తరపున సభాధ్యక్షులు, ముఖ్య అతిధుల ద్వారా సన్మానం జరిగింది.

తనకు జరిగిన సత్కారానికి శ్రీ బాలి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రసంగించారు.

శ్రీ తలిశెట్టి గారి బంధువు (మరదలి కుమారుడు), శ్రీ ఆర్.కె. గోనెల (రిటైర్డ్ ఐ.ఏ.ఎస్), ప్రముఖ కార్టూనిస్టు శ్రీ రామకృష్ణలు ప్రసంగించారు. మిమిక్రీ శ్రీనివాస్ తన వెంట్రిలాక్విజం ప్రదర్శనతో హాస్య ప్రసంగంలో శ్రోతలను మైమరిపింపజేశారు.

వచ్చేసారి మరిన్ని బహుమతులతో ... మరింత వైభవంగా కార్టూనిస్టుల పండుగ జరగాలని ఆకాంక్షలు వ్యక్తమయ్యాయి.


ఈ సందర్భంగా ఏర్పాటైన కార్టూన్ల ప్రదర్శన అందరి మన్ననలు పొందింది.

సభ ప్రారంభంలో ప్రార్థనా గీతం, 'కార్టూనిస్ట్ దినోత్సవంపై వ్రాసిన స్వీయ కవితను శ్రీమతి రాజవరం ఉషా ఆలపించారు. ప్రముఖ కార్టూనిస్ట్లు, రచయితలు ఎందరో ఉద్దండులతో సభ శోభిల్లింది.

ఈ సభ నిర్వహణకు ప్రముఖ పాత్ర వహించిన హాస్యానందం 'ఫుల్ పిల్లర్' శ్రీ భీం గారికి హాస్యానందం తన కృతజ్ఞతలు తెలుపుతోంది.

–బి.ఎస్. శర్మ









(మరికొన్ని ఫొటోలు 24వ పేజీలో)



కండ్లకుంట శరత్‌చంద్ర

హాస్యచంద్ర 001



పెళ్ళికాలేదని ఒకడు, పెళ్ళాం తంతోదని ఇంకొకడు, ఎంసెట్‌లో ఫస్ట్ ర్యాంక్ రాలేదని ఓ లక్షమంది, ఆధార్ కార్డ్ లేదని ఓ యాభై కోట్ల మంది, సొంత ఇల్లు లేదని ఓ దోసెడుమంది, ఇన్‌కమ్‌టాక్స్ వాడి దృష్టి పడిందని ఓ గుప్పెడు మంది, తీసిన సినిమా ఫట్ అయ్యిందని ఓ దర్శకుడు, పక్కోడి సినిమా హిట్ అయ్యిందని మరో దర్శకుడు, టి.వి.సీరియల్ పెట్టాలా......క్రికెట్ పెట్టాలా...అనీ టి.వి. రిమోట్ కోసం తన్నుకునే కుటుంబ సభ్యులు, పిజ్జా తినడానికి డబ్బులివ్వలేదని ఇంట్లో సామాన్లను ఎత్తి కుదేసే పదవ తరగతి పిల్లలూ, యాభైవేల రూపాయల విలువ గల సెల్‌ఫోన్ కొనివ్వలేదని తల్లిదండ్రులను బండబూతులు తిట్టే ఇంటర్మీడియట్ పిల్లలూ, ఎన్నికలలో జనాలను ఎలా బకరాలను చేయాలా అనీ తలలు బాదుకునే బురిడీ నాయకులు, కూలే విమానాలు, పడిపోయే భవనాలు, పట్టాలు తప్పే రైళ్ళూ, నీళ్ళలో దూకే బస్సులు.... చెత్తనంతా 'బ్రేకింగ్' న్యూస్ అంటూ జనాల నెత్తిన కడవల కొద్దీ గుమ్మరించే న్యూస్ ఛానళ్ళూ.....

ఇలా ఎవరి ఏడుపు వాడిది. నవ్వడం మరచి పోయిన మనిషికి నవ్వును గుర్తు చేసే 'హాస్యచంద్ర' ప్రేమకోసం పరిశోధన సాగిందిలా......

◆◆◆

సాఫ్ట్‌వేర్ కంపెనీ నుండి ఉద్యోగులు నెమ్మదిగా బయటకి వస్తున్నారు.

అందులో సీతాకోక చిలుకల్లాంటి అమ్మాయిలు, 'ఇందువదన కుందరదన మంద గమన....' పాటకు జీవం పోస్తున్న వారిలా ఉన్నారు. వారి మధ్యలో మెరిసిపోతూ పొందికగా నడుస్తోంది ఈ కథ హీరోయిన్ సమత.

"ఏమే...! అదిగో మన మేనేజరు లకేష్ తన కారులో ప్రమతిని ఎక్కించుకొని వెళ్తున్నాడేవ్!" అంది ఒక అమ్మాయి.

"ఇందులో వింతేముంది? దానికి ఒక్క సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాం రాయడం చేతకాదు. ఈ మేనేజరు గాడిని గిల్లుతూ పనేమి చేయకుండా నెట్టుకొచ్చేస్తోంది. ఇది గిల్లుతుంటే వాడెందుకు ఊరుకుంటాడు. ఇప్పుడు ఇద్దరూ ఇంటికి వెళ్ళరు... రోడ్లన్నీ కొలిచి... స్వీట్ నథింగ్స్ ముగించుకుని వెళతారు. వాడికి ఇద్దరు పిల్లలున్నారు, దీనికి పెళ్ళై ఓ పాప ఉంది. అయినా ఇద్దరికీ సిగ్గులేదు" అంది ఓ ప్రమద.

"వాళ్ళగొడవ ఎప్పుడూ ఉండేదేగా, నిన్న 'అక్షింతలు' సీరియల్‌లో హీరోయిన్ పెకపెకా మొగుడి నడ్డిమీద తన్ని భలే ఎంజాయ్ చేసింది కదూ!" అందో భామ.

"అవునే! భలే చేసింది. ఆ సీరియల్ చూసిన మా పక్కింటి ఆంటీ ఈ రోజు ఉదయం తన మొగుడ్ని అదే రీతిలో సత్కరించింది." చెప్పి పకపకా నవ్వింది.

"ముళ్ళ కంపలు' సీరియల్‌లో విశాలాక్షి మొగుడు తన ఎదురింటి ఆంటీ దగ్గరకెళ్ళి తన బాధను వెళ్లబోసుకున్న సీన్‌లో ఆయనను ఒళ్ళో బెట్టుకొని భలే ఓదార్చింది కదూ!!" గుర్తు చేసింది ఒక తరుణి.

"సతీమణి' సీరియల్ 2496వ ఎపిసోడ్‌లో...హీరోయిన్, తన మరిది చెంప పగలగొట్టే సీన్‌లో కట్టుకున్న చీరలాంటి చీర నా నిశ్చితార్థంలో నాక్కాబోయే అత్తగారు వాళ్ళు పెట్టారు!" మురిసిపోయింది ముగ్ధ.

"అవునే నాకు తెలీకడగుతాను ఆడవాళ్ళు గర్భం ధరించేది 9 నెలలో కదా! మరి 'సూర్యముఖి' సీనియల్ హీరోయిన్ చెల్లెలు రెండేళ్ళ క్రితం అంటే...972వ ఎపిసోడ్‌లో ప్రెగ్నెంట్ అయినట్లు చూపారు. మరి ఇంతవరకు ఆమె కడుపు సైజూ పెరగదు......బిడ్డనూ కనదూ. నాకు తెలిసి ఏనుగు మాత్రమే బిడ్డను రెండేళ్ళ పాటు కడుపులో మోస్తుంది." అంది ఓ పైదిలి.

"అబ్బబ్బ! ఆపండే మీ ఇళ్ళన్నీ ఆఫీసుకు దగ్గరగా ఉండడం వల్ల ఇంటికెళ్ళి ఆ జీడిపాకపు సీరియళ్ళు చూస్తున్నారు. చూసి ఊరుకోకుండా ముసలమ్మల లాగా వాటి గురించి వెధవ డిస్కషన్స్!" చిరుకోపంగా అంది సమత.

ఇలా కబుర్లు చెప్పుకుంటూ వస్తుండగా..... ఎప్పటిలాగే వాళ్లముందునుండి కట్ కొడుతూ

దూసుకెళ్ళి తన కారును బస్‌స్టాప్ దగ్గర ఆపి, సమత వంక ఓ చూపు విసిరాడు డబ్బారెడ్డి.

అమ్మాయిలందరూ తలో దిక్కూ వెళ్ళిపోయారు.

సమత, ప్రియ బస్‌స్టాప్ దగ్గర కొచ్చి ఆగారు.


"అదిగో నీకు లైనేసే డబ్బారెడ్డి, కారులో కూర్చుని పళ్ళికిలిస్తున్నాడు చూడు" చెప్పింది ప్రియ.

"కాస్త తలకాయ తిప్పి ఎడమవైపు చూడు, బడ్డీకొట్టు దగ్గర నిలబడి, వెకిలి నవ్వు నవ్వుతున్న బైక్ బాషాగాడూ! అలాగే రోడ్డవతలకి ఓ చూపు పారెయ్ తలదువ్వుకుంటూ.....నన్నే చూస్తున్న శ్రీధర్ గాడు! బస్‌స్టాప్‌లో అటు చివరకు ఓ లుక్కేయ్!... మనం బసెక్కగానే... మనతో పాటు ఎక్కి మూడు బస్సులు మారి, నాతో పాటు మెహదీపట్నం దాకా ప్రయాణించడానికి రెడీగా ఉన్న శేఖర్ గాడూ!... నేను బస్ దిగాక మా ఇంటిదాకా తోడొచ్చే రవి గాడు! మా ఇంటి మెయిన్ గేట్ నుండి, మూడవ అంతస్తులోని మా ఫ్లాటు దాకా పిల్లిలా అనుసరించే మా ఎదురు ఫ్లాట్ ఆదిత్య గాడు!... లిస్ట్ చాలా పెద్దదిలే"

"నువ్వు ఆల్రెడీ హాస్యచంద్రను ప్రేమిస్తున్న సంగతి......వీళ్ళకు చెప్పొచ్చు కదా!!" అంది ప్రియ

"ఆల్రెడీ కొందరికి చెప్పాను....వాళ్ళు వింటేనా! ఈ మధ్యన వస్తున్న సినిమాలలోని హీరోలలా చెత్తవాగుడు వాగుతూ–మేమూ ట్రై చేసుకుంటాం, ఫీల్ మై లవ్... నువ్వు ఎవడినైనా ప్రేమించు, కానీ నన్నే పెళ్ళి చేసుకో... అంటూ తింగరిగా మాట్లాడుతున్నారు!!"

బస్సు యధావిధిగా ఆలస్యంగా వచ్చి... ఎప్పటిలానే సగం భారతదేశాన్ని మోస్తూ, తన అలవాటు రీత్యా బస్‌స్టాపుకు వందగజాల ముందుకెళ్ళి ఆగింది. నలుగురు దిగారు.... నలభై మంది ఎక్కారు. 'కుయ్యో... మొర్రో...' అని మొత్తుకుంటూ బస్సు బయల్దేరింది.



అప్పటి వరకూ వీళ్ళ వెనకే నిలబడి, వీళ్ళ సంభాషణ అంతా విన్న, కంప్యూటర్ కామేశం తన కారులో కూర్చుని ల్యాప్‌టాప్ తెరిచాడు.

✦✦✦

"సార్ ! నా భార్య తప్పిపోయింది. మీకేమైనా కనిపించిందా?" అడిగాడు ఆ అభాగ్యుడు, షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న భాగ్యనగర వాసిని.

"ఎలా ఉంటారావిడ!?" అడిగాడు ఓ అందమైన యువకుడు.

"కాస్త లావుగా,చామన ఛాయ రంగులో ఉంటుంది. ఎత్తు అయిదడుగుల రెండంగుళాలు. ఎర్ర అంచు ఉన్న లేత ఆకుపచ్చ చీర, నీలం రంగు జాకెట్ ఉంది. తెలుగు, ఇంగ్లీషు మాట్లాడుతుంది. మొహం మీద పెసర గింజంత పుట్టుమచ్చ ఉంటుంది" చెప్పాడు టెన్షన్ పడుతూ.

"మీరు ప్రతిరోజూ రేడియో వింటారా?" అడిగాడు భాగ్యనగర్ నివాసి.

"ఔను ఏం!?"

"తప్పిపోయిన వాళ్ళ వివరాలు రేడియోలో చెప్పేటప్పుడు ఇలాగే చెప్తారు. అందుకని అడిగాను. ఎలా తప్పిపోయింది?" ప్రశ్నించాడు యువకుడు.

"మేము ఒంగోలు నుండి వచ్చాం సార్. మా పని పూర్తయ్యాక షాపింగ్ కోసమని ఈ కాంప్లెక్స్‌లోనికి వచ్చాం"



"వచ్చారా... ఆవిడ లాక్కొచ్చిందా?" చిరు నవ్వుతో అడిగాడు.

"ఆవిడే లాక్కొచ్చింది. నేను కట్‌డ్రాయర్ కొనుక్కుని వెనక్కి తిరిగి చూసే సరికి లేదు"

"కాసేపు ఆగండి... మీ సెల్‌కు ఫోన్ చేస్తుందేమో?"

"ఏమిటి ఆగేది! నా పిండాకూడు.రెండు గంటలయ్యింది...ఆవిడ తప్పిపోయి."

"ఓహ్!అలాగా! డోన్ట్‌వర్రీ !ఆవిడే మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చేలా చేస్తాను"

అప్పటికే వారి సంభాషణలను వింటున్న జనానికి కుతూహలంగా ఉంది.

"మీరు ఆ షాపు ముందు నిల్చోండి..." చెప్పాడు భాగ్యనగర వాసి.

ఒంగోలు వాసి నిల్చున్నాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ మేడమ్!... కొంచెం సేపు మీ అందాన్ని అరువిస్తారా?" అడిగాడు భాగ్యనగర వాసి, అక్కడ నిల్చున్న ఓ అందమైన యువతిని.

ఆమె అతని వంక అర్థం కానట్టు చూసింది.

"మీరు ఓ ఐదు నిమిషాలు ఆ భార్య వియోగితో నవ్వుతూ, తుళ్ళుతూ మాట్లాడగలరా?"

"ఎందుకూ?"





ఆ టాపిక్! -ఈ కార్టూన్


Jayadev

కార్టూన్‌కి రెండు వ్యాఖ్యలు అవసరమా?

అవసరమైతేనే రెండు వ్యాఖ్యల్ని క్వశ్చన్- ఆన్సర్ పద్ధతిలో వాడాలి. ఐతే ఆ వ్యాఖ్యలకి బొమ్మతో సంబంధం వుంటేనే అది కార్టూన్‌గా నిలబడుతుంది. లేదంటే కేవలం జోకుగా మిగిలిపోతుంది.

ఈ రెండు కార్టూన్లను చూద్దాం! మొదటి బొమ్మలో, వ్యాఖ్యలకి, వేలి ఉంగరానికి వున్న లింకును ఎత్తి చూపడం జరిగింది. రెండో బొమ్మలో అదే లింకును మరికొంత బ్యాక్‌గ్రౌండ్ డీటెయిల్స్‌తో విశదీకరించడం జరిగింది.





కార్టూన్ చూడగానే పాఠకుడు గమనించేది ఆ కార్టూన్‌లోని క్యారెక్టర్ల ముఖకవళికలని, వాళ్ళ భంగిమలని, వేషధారణని వగైరాలని. తర్వాత వ్యాఖ్య చదవడం ప్రారంభించి, అందులోని హాస్యాన్ని అవగాహన చేసుకుని ఆనందించడం జరుగుతుంది.

ఈ కార్టూన్‌లో వ్యాఖ్యలు చదివితేనే హాస్యం అర్థమయిపోతుంది. ఐతే బొమ్మతో ఇమిడ్చి చూపించి, దానికి కార్టూన్ రూపం ఇవ్వడంలోనే వుంది కార్టూనిస్ట్ నైపుణ్యం!

(ఈ టాపిక్‌కి స్ఫూర్తి, మార్చి 2013 హాస్యానందంలోని తోపల్లి ఆనంద్‌గారి కార్టూన్)

"మీరు అందంగా ఉన్నారు కాబట్టి!"

"అంటే...!?"

"ప్రశ్నలు వద్దు. దయచేసి సహకరించండి. ఆ భార్యాభర్తలను వీలైనంత త్వరగా కలపొచ్చు" చెప్పాడు భాగ్యనగరవాసి.

ఆమె సరేనని తలూపి... ఒంగోలువాసి ముందు నిల్చుని నవ్వసాగింది.

"మీరు నవ్వండి మాస్టారూ" చెప్పాడు భాగ్యనగర వాసి.

"భార్య తప్పిపోయి... ఏడుస్తుంటే నవ్వెలా వస్తుంది సార్ ?" ఏడుపు గొంతుతో అన్నాడు ఒంగోలు వాసి.

చుట్టుప్రక్కల వారికి కుతూహలం పెరుగుతోంది. ఆసక్తిగా వీళ్ళ వంకే చూడసాగారు.

"నేనొక జోక్ చెప్తాను. నవ్వొస్తే నవ్వండి" అని, భాగ్యనగరవాసి, ఓ జోక్ చెప్పాడు.

"కొందరు.....ఫోన్లు చెయ్యకుండా మిస్‌డ్ కాల్స్ మాత్రం ఇస్తుంటారు.

అలాంటి ఓ అమాయకరావు......తన ఇల్లు కాలిపోతుంటే....ఫైర్ ఇంజన్ వారికి మిస్‌డ్ కాల్ ఇచ్చాడట"

ఆ అమ్మాయి ఫక్కున నవ్వింది.

ఒంగోలువాసి చిరునవ్వు నవ్వాడు.

"ఆహారం సరిగ్గా జీర్ణం కాలేదని నా స్నేహితుడొకడు డాక్టర్ దగ్గరికెళ్ళి మందులు రాయించుకున్నాడు. ఏమైందో తెలుసా?"

"ఏమైంది?" అడిగాడు ఒంగోలు వాసి.

"ఏమైందో చెప్తాను గానీ నా వంక చూడకండి. ఆ అమ్మాయి వంకే చూడండి. దూరం నుండి చూసేవాళ్ళకు మీరూ... ఆ అమ్మాయీ మాట్లాడుకుంటున్నారని అనిపించాలి..." చెప్పాడు భాగ్యనగరవాసి.

ఒంగోలువాసి తలూపి, ఆ అమ్మాయి వంక చూస్తూ, "ఏమైందో చెప్పండి?" అన్నాడు.

"ఏమవుతుంది. ఆ మాత్రలు కూడా అరగలేదు." ఆ అమ్మాయితో పాటు, ఒంగోలు వాసి కూడా నవ్వాడు.

"ఒకామెకు ముగ్గురు పిల్లలు. ఒక్కో పిల్లాడికి మధ్య వయసులో తేడా సరిగ్గా ఐదేళ్ళు. అంటే పెద్దవాడికి ఇరవై...రెండవవాడికి పదిహేను, మూడోవాడికి పది. కరెక్టుగా వయసులో ఐదేళ్ళ తేడా ఎలా వచ్చిందీ తెల్సా?"

"తెలీదు ఎలా?" ఈసారి ఆ అమ్మాయి అడిగింది.

"ఆమె భర్త ఎమ్.ఎల్.ఏ. కాబట్టి" మళ్ళీ ఇద్దరూ ఫక్కున నవ్వారు.

వాళ్ళతో పాటు, ప్రక్కనున్న వారు కూడా నవ్వారు.

అంతలోదూరంనుండి చీరలు బేరమాడుతున్న ఒంగోలువాసి భార్య వేగంగా పరుగెత్తుకొచ్చి- "ఎవరీ అమ్మాయి....మర్యాదగా చెప్పండి" అంది భర్త చొక్కా పట్టుకొని.

అందరూ ముసిముసి నవ్వులు నవ్వారు.

"మీ ఐడియా ఫలించింది. థాంక్యూ సర్ రియల్లీ యు ఆర్ గ్రేట్...." మెచ్చుకోలుగా అన్నాడు ఒంగోలువాసి.

"ఇవన్నీ నాకు మామూలేనండి. నా వృత్తే ఇది" అన్నాడు భాగ్యనగరవాసి.

"అంటే?..." అర్థం కానట్లు అడిగాడు, ఒంగోలువాసి.

"నేను డిటెక్టివ్‌ను. పేరు హాస్యచంద్ర"

"హా...స్య....చం....ద్ర!! అదేం పేరు?" ఈసారి ఆ యువతి అడిగింది.


"మా నాన్నగారు జంధ్యాల గారి అభిమాని. అందుకే ఆ పేరు పెట్టారు"

"నైస్ నేమ్ !" ఎవరో అన్నారు. **(సశేషం)**



ఏవిఎమ్

మనవాళ్ళు



మల్లిక్ కామెడీ కథలు

సినిమాకో కథ కావాలి!

చంచల్రావు ద్వారకా హోటలుముందు ఆటో దిగాడు.

ఆటోవాడికి డబ్బులిచ్చిజేబులోంచి ప్రొడ్యూసరు భేతాళరావు రాసిన ఉత్తరం తీసి ఓ మారు దానివంక చూశాడు.

రూమ్ నెంబరు నూట పదకొండులో శుక్రవారం రోజు తనని కలవవలసిందిగా భేతాళరావు రచయిత చంచల్రావుకు ఉత్తరం రాశాడు.

చంచల్రావు జిప్ బ్యాగ్‌ని చంకలో ఇరికించుకుని రూమ్‌నెంబరు నూట పదకొండు ముందు ఆగాడు.

తలుపు దగ్గరగా వేసి వుంటే మెల్లగా తోశాడు.

"ఎవడ్రా వాడు...' అంటూ భయంకరమైన కేక వినిపించడంతో కంగారుపడి వెనక్కి వచ్చేసి తలుపు దగ్గరకి మూసేసి డోరుమీద నెంబరు చూశాడు.

నూట పదకొండు అనే వుంది!

కొంపదీసి నూట ఒకటికానీ కాదు కదా?"

జేబులోంచి మళ్ళీ ప్రొడ్యూసరు భేతాళరావు రాసిన ఉత్తరం తీసి చూశాడు. అందులో రూమ్ నెంబరు నూటపదకొండులోనే వుంటున్నట్లు రాసుంది.

అప్పుడు చంచల్రావుకి మరో గొప్ప సందేహం వచ్చింది.

కారిడార్లో వెళ్తున్న సర్వర్ని ఆపి "ఇది అసలు ద్వారకా హోటలేనా?" అని అడిగాడు.

"ద్వారకా హోటలు అవునో కాదో తెలుసుకోకుండా లోపలికెందుకొచ్చారు? ద్వారకానే!" అన్నాడు సర్వరు అదో మాదిరిగా చూస్తూ.

చంచల్రావు తలుపుమీద మెల్లగా మునివేళ్ళతో శబ్దం చేసి- "లోపలికి రావొచ్చాండీ?..." అన్నాడు.

"రావచ్చు..." అందిందాక అరిచిన గొంతు గట్టిగా.

చంచల్రావు లోపలికి అడుగుపెట్టాడు.

లోపల మంచంమీద నలభై అయిదేళ్ళవ్యక్తి కూర్చుని వున్నాడు.

గదిమూల నిలబడి ఓ పడుచుపిల్ల కుచ్చెళ్ళు సర్దుకుంటుంది.

"ఈ బుద్ధి ముందే వుండక్కర్లేదయ్యా? ఆ...? అడక్కుండా లోపలికి తోసుకొచ్చేయడమే!" అన్నాడు ఆ పెద్దమనిషి.

"ఇంతకీ ఎవరు కావాలి?"

"భేతాళరావుగారు కావాలండీ..." అన్నాడు చంచల్రావు పడుచుపిల్ల వంక చూస్తూ.

"నేనే భేతాళ్రావుని! ఆమెమో నా సెగట్రీ... హి...హి..." అన్నాడు భేతాళరావు సిగ్గుపడుతూ.

"నేను రచయిత చంచల్రావునండీ... మీరు నన్ను కలవమంటూ ఉత్తరం రాశారు కదా... అందుకని వచ్చాను." మెల్లగా చెప్పాడు చంచల్రావు.

"ఓఁ అయితే తమరేనన్నమాట ఆ రచయిత తమర్నెప్పుడు సూళ్ళేదులే... కూసోండి... కూసోండి..." అన్నాడు భేతాళరావు మంచానికి ఎదురుగా వున్న కుర్చీని చూపిస్తూ.

"థాంక్సండీ..."

చంచల్రావు ఆ పడుచుపిల్లవంక చూస్తూ కూర్చున్నాడు.

"ఏటలా సూత్తన్నావ్? సెగట్రీ అంటే నమ్మకం కుదర్లంలేదా? ఏ యగస్ట్రానో అనుకుంటున్నావా ఏంది కొంపదీసి?... నా సెగట్రీనే... పేరు లిల్లీ." అన్నాడు భేతాళరావు పళ్ళికిలిస్తూ.

"అబ్బే... నేను నమ్మకపోవడం ఏటండీ... నమ్ముతున్నాలెండీ... మీ సెక్రట్రీయేగా." అన్నాడు చంచల్రావు అనుమానంగా లిల్లీవంక చూస్తూ.

లిల్లీ చీర సర్దుకోవడం పూర్తయింది.

"రా లిల్లీ... కూర్చో..." అన్నాడు భేతాళరావు.

లిల్లీ వయ్యారంగా నడుచుకుంటూ వచ్చి... భేతాళరావు ఒళ్ళో కూర్చుంది.

"ఏటిదీ? పరపురుషుడి ఎదురుగా కూర్చోవడం... లే! లేసి పక్కన కూర్చో..." విసుక్కున్నాడు భేతాళరావు.





"పోనీ అయనకి చిరాగ్గా వుంటే నా ఒళ్ళో కూర్చోవచ్చు." అన్నాడు చంచ్రలావు మొగ మాటంగా.

లిల్లీ చంచ్రలావువైపు వయ్యారంగా రెండ డుగులు వేసింది.

"ఏయ్! ఏటే అది? రమ్మనగానే ఎల్లిపోవ డమే! అక్కడే కూర్చో... ఏంటయ్యా నీ వాలకం సూత్తంటే నీకు సినిమాశాన్సు అక్కర్లేదులా వుంది" కొర కొరా చూస్తూ అన్నాడు భేతాళ రావు.

చంచ్రలావు నాలుక కొరుక్కుని చెంపలేస్కు న్నాడు.

"క్షమించండి.... మీకు ఇబ్బందిలేకుండా చూద్దామనే అలా అన్నాను గానీ వేరే దురు ద్దేశం ఏమీ లేదండీ..."

లిల్లీ భేతాళరావు పక్కన కూర్చుంది.

"చాలాకాలంనుంచి నా దగ్గర సెగ్రట్రీగా పంజేస్తుంది కదా... అందుకే కూసింత సను వొచ్చి అలా నా ఒళ్ళో కూర్చుంటా వుంటాది... హి హి హి" సంజాయిషీగా అన్నాడు భేతాళ రావు.

"చనువొస్తే అంతేకదండీ మరి? ఈవేళ నేను మీకు పరిచయం అయ్యానా? రేపు మళ్ళీ కలిసామనుకోండి... ఆనక ఎల్లుండి ఇంకో సారి కలిసామనుకోండి... అలా మాటిమాటికీ కలుస్తున్నామనుకోండి... అప్పుడు నాకూ చను వొస్తుంది." అన్నాడు చంచ్రలావు సంబరంగా.

"అంటే నువ్వుకూడా నా ఒళ్ళో కూర్చుందా మనా?... ఏంటి నీ ఉద్దేశం? ఆ!..." అన్నాడు భేతాళరావు కోపంగా చూస్తూ.

ముందు చంచ్రలావు ఆనందంగా అవున న్నట్లు తల వూపి తరువాత భేతాళరావు ముఖం చూసి నాలుక్కొరుక్కుని చెంపలేస్కున్నాడు.

"క్షమించండి... ఏదో పొరపాట్న అన్నాను."

"ఊ... ఇంతకీ నిన్నెందుకు పిలిపించానో తెల్సా?..." అన్నాడు విలాసంగా కాలుమీద కాలేసి ఊగిస్తూ భేతాళరావు.

"తెలుసండీ... మీరు తీయబోయే సినిమాకి కథ కావాలి! అంతేకదా" అన్నాడు చంచ్రలావు బ్యాగ్‌జిప్ తెరుస్తూ.

"ఏంటది!? అదెందుకు తెరుస్తున్నావ్?" కంగారుగా అడిగాడు భేతాళరావు.

"దీన్నిండా నే వ్రాసిన కథలు తెచ్చానండీ. మీకు వినిపిద్దామనీ..." ఉత్సాహంగా చెప్పాడు చంచ్రలావు.

భేతాళరావు ఘొల్లున నవ్వాడు.

లిల్లీ కిచకిచా నవ్వింది.


చంచ్రలావు తెల్లబోయి చూశాడు.

"లేకపోతే ఏంటయ్యా? కతలు తెచ్చావా?... అయి మాకు సదివి వినిపిస్తావా?... ఎవడైనా వింటే నవ్వుతాడు. నీకు మా సిన్మాలో హీరో హీరోయిన్లు ఎవరో తెల్సా?" అన్నాడు భేతాళ రావు నవ్వుతుంటే కారిపోతున్న చొంగని తుడుచుకుంటూ.

"తెలీదండీ..." అయోమయంగా చెప్పాడు చంచ్రలావు.

"మరి తెలీకుండా ఏ కతని మాకు ఇనిపిస్తా వయ్యా? అయినా ఇలా ముందుగా రాసిన కతలు మాకు పనికిరావయ్యా... మేం బుక్ చేసిన హీరో హీరోయిన్లకు సరిపడేలా కథని ఇప్పటికిప్పుడు అల్లాల! మా బామ్మర్ది నువ్వేదో గొప్ప రచయితనీ, పత్రికల్లో యడాపెడా కథ రాసేస్తుంటావ్ అని చెప్తే నిన్ను పిలిపిం చాను...నీకు బొత్తిగా అనుభవం లేదేందయ్యా. ఆc...?"

"పోన్లే డాళింగూ... సిన్మాకి రాయడం అను



భవం లేదనుకుంటా... మనం చెప్తే మనకి కావాల్సిన విధంగా ఆయన రాస్తారులే..." అంది లిల్లీ వయ్యారంగా.

భేతాళరావు దీర్ఘంగా నిట్టూర్చి అన్నాడు.

"మన బొమ్మలో కిరణ్, తారశ్రీని హీరో హీరోయిన్లుగా బుక్ చేశామయ్యా. మరి ఆళ్ళకి తగినట్టు కత రాయాలి!..."

చంచ్రావు ఓసారి మెడచాపి, దగ్గి, గొంతులో కిజ్ కచ్ అంటే ఓ దగ్గుబిళ్ళేస్కుని గొంతు సవరించుకుని "ఒకూళ్ళోనేమో ఒక రామయ్య వున్నాడంటా... ఏదో వూళ్ళో సీతమ్మ వుందంటా... మరేమో వాళ్ళిద్దరూ ఒకే కాలేజీ అంటా..."

భేతాళరావు కంగారుపడిపోయాడు.


"ఆగాగు... ఏటా కత సెప్పడం?... ఆఁ! నువ్వేదో తాతయ్య అయినట్టూ... మేం నీ మనవళ్ళం అయినట్టూ. ఇట్టా లాభంలేదు... కత సెప్తె సిన్మా చూసినట్టుండాలా!"

లిల్లీ కిచ కిచా నవ్వింది.

చంచ్రావు మళ్ళీ మెడపైకి చాపి దగ్గి గొంతు సవరించుకున్నాడు.

"ఆగు! అప్పుడే కత సెప్పమాక!! స్టోరీ డిస్కషన్‌లో మా వాళ్ళంతా కూడా వుండాల. ఆళ్ళు సెంటర్‌దాకా ఎల్లారు.... ఇప్పుడే వస్తారు!" అన్నాడు భేతాళరావు.

ఒక అయిదు నిమిషాల తరువాత భేతాళరావు బావమ్మర్ది శంభులింగం, తమ్ముడు కూర్మారావు, డైరెక్టర్ ఎల్లారావు, అసిస్టెంటు డైరెక్టరు పుల్లారావు గదిలోకి బిలబిలా వచ్చారు.



భేతాళరావు చంచ్రావుకి అందర్నీ పరిచయం చేశాడు.

"ఆఁ... ఇంక కూర్చుందామా?" అన్నాడు భేతాళరావు బావమ్మర్ది శంభులింగం.

"కూర్చుందాం... కూర్చుందాం!" అన్నాడు కూర్మారావు సంబరంగా.

"మొదలెడ్దాం... హిహిహి..." పుల్లారావు మెలికలు తిరుగుతూ అన్నాడు.

చంచ్రావు మెడచాపి ఓమారు దగ్గి గొంతు సవరించుకున్నాడు.



"ఏంటి గొంతు సవరించుకుంటున్నావ్? మొదలెడ్దాం అంటే స్టోరీ డిస్కషన్ అనుకుంటున్నావా...? కాస్సేపు దాన్ని పక్కన పెడ్దాం..." అన్నాడు డైరెక్టర్ ఎల్లారావు చంచ్రావుతో.

శంభులింగం బెల్‌నొక్కి రూమ్‌బాయ్‌ని పిలిచాడు.

"ఎవరెవరికి ఏం కావాలో చెప్పండి..." అన్నాడు డైరెక్టర్ ఎల్లారావు.

"నాకు బీర్..."

"నాకు విస్కీ సోడా..."

"నాకు బ్రాందీ..."

ఎవరికి కావాల్సినవి వాళ్ళు టకటకా చెప్పేస్తున్నారు.

"నాకు వైన్ కావాలి!" చివరగా లిల్లీ అంది.

"ఆఖరికి నువ్వుకూడా ఆర్డరు చేశావా...? దిక్కుమాలిన స్టోరీ డిస్కస్సు కాదుగానీ... సినిమాకి పది కోట్లైతే ఈ వ్యవహారాలన్నింటికీ డబులౌద్ది" నెత్తిన గుద్దేసుకున్నాడు భేతాళరావు.

ఓ పావుగంట తరువాత సీసాలు, మిక్చర్, జీడిపప్పులూ, వగైరా వగైరా వచ్చాయ్.

"ఊఁ... సూత్తారేం...? కానియ్యండి" పళ్ళు బిగపట్టూ అన్నాడు భేతాళరావు.

రెండు రౌండ్లయ్యాయి.

"ఆఁ!ఇంక ఇప్పుడు చెప్పవయ్యా కథేంటో?' అన్నాడు డైరెక్టర్ ఎల్లారావు.

చంచ్రావు మెడ మరోసారి సాగదీసి... ఓసారి దగ్గి... గొంతు సవరించుకుని కథ

చెప్పసాగాడు.

"సినిమా ఒక కాలేజీ యూనివర్శిటీ ఫంక్షన్ లో స్టార్ట్ అవుతుంది. ముందు ఒక డాన్సు డ్రామా వుంటుంది. అందులో గోపీ పాటకి ప్రైజివ్వాలో లేదా రాధ డాన్సుకి ప్రైజివ్వాలో అర్థంకాదు... చివరికి ఇద్దరికీ ఫస్టు ప్రైజిస్తారు. అంతేకాదు, గోపీకి చదువులో, ఆటల్లో, పాటల్లో అన్నింటిలోను ఫస్టుప్రైజ్ వస్తుంది..."

వింటున్న అందరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకుని తృప్తిగా తలలూగించారు.

"ఇంకేముంది రాధ, గోపీ చేతుల్లోని వెండి కప్పులన్నీ చూసి గోపీని ఆరాధనగా, ప్రేమగా చూస్తుంది..."

"హో...రాధ గోపీని ప్రేమిస్తుందా?"

భేతాళరావు గుండెలమీద చెయ్యేస్కుని కళ్ళింతింత చేస్కుని అడిగాడు.

"ఆ సుబ్బరంగా ప్రేమిస్తుంది... అన్నింట్లోనూ తెలివైనవాడు... బుద్ధిమంతుడూ... పైగా అందగాడు... ప్రేమించక ఏం చేస్తుంది..." అన్నాడు చంచ్రావు.

అంతే! వింటున్న అందరూ ఘొల్లున నవ్వారు.

చంచ్రావు అయోమయంగా చూశాడు.

"ఏం కతయ్యా అది?... ఆ...?" చొంగ తుడుచుకుంటూ అడిగాడు భేతాళరావు.

"సినిమాకి కథ రాయడం ఇదే కదా మొదలు.... పాపం! వేళాకోళం ఆపండి డార్లింగులూ... ఆయన బాధపడ్తారు..." అంది లిల్లీ నవ్వుతున్న అందర్తో.

"నువ్వు సెగ్రెట్రీ నాకా లేకపోతే ఇక్కడున్న అందరికీనా? అందర్నీ డార్లింగులని అంటావేం? అఁ...?" కయ్‌మంటూ లేచాడు భేతాళరావు.

"నువ్వు చెప్పవోయ్ అసిస్టెంటూ..." కులాసాగా అన్నాడు డైరెక్టర్ ఎల్లారావు.

"ఏమయ్యా!... అలా వెంటనే ప్రేమించేస్తే సస్పెన్స్ ఏముంటుందయ్యా...? చూసేవాళ్ళు హీరోయిన్ ప్రేమిస్తుందా లేదా అని ఊర్కె తెగ ఇదయిపోయి సస్పెన్స్‌లో కొట్టుకుని చావాలి... ఊ... ఎలా చెప్తావో చెప్పు మరి" అన్నాడు అసిస్టెంటు డైరెక్టర్ పుల్లారావు.

చంచ్రావు ఓ నిమిషంపాటు సీలింగువంక చూసి ఆలోచించి "ఊ... వినండి" అన్నాడు.

అందరూ గ్లాసుల్లోని ద్రవం కాస్త కాస్త చప్పరిస్తూ జాగ్రత్తగా వినసాగారు.

"మరేమో గోపీకి, రాధకీ మొదట్నుంచీ అస్సలు పడదు. ఒకసారి గోపీ పార్కులో రాధని ఏడిపిస్తూ పాట పాడ్తే ఒక చెంపదెబ్బకూడా కొడుతుంది..."

"శభాష్... ఇప్పుడు దార్లో పడ్డావ్" అన్నాడు భేతాళరావు మెచ్చుకుంటూ.

"అన్నట్టు నీకు పాటలు రాయడం వచ్చా?" అన్నాడు కూర్మారావు.


"వొచ్చు" అన్నాడు చంచ్రావు.


"అయితే పార్కులో హీరో హీరోయిన్ని ఏడిపిస్తూ పాడేపాటని నువ్వైతే ఎలా రాస్తావ్ చెప్పు?"

చంచ్రావు రెండు నిమిషాలు ఆలోచించి పాట చెప్పాడు.

"నా అనురాగ వల్లరీ...
నా యదలో ఏదో అల్లరీ...
మరువేల మొలకా రావా
నీ పరువాలన్నీ దోచుకోనా..."

అతని పాట వింటూనే అక్కడున్నవాళ్ళ మొహాన కత్తివేటుకి నెత్తురు చుక్క లేకుండా పోయింది.





"ఏటీ...? సినిమాకి ఈ పాట రాద్దామ నేనా?.... నువ్వే కాలంలో వున్నావయ్యా రైటరూ?" అన్నాడు భేతాళరావు మెల్లగా.

చంచలరావు తెల్లమొహం వేశాడు.

శంభులింగం అందుకున్నాడు.

"పాటెలా వుండాలో నేను చెప్తాను విను."

ఓసారి గొంతు సవరించుకుని మొదలు పెట్టాడు.

"నీ కోకలోని అందాలు ఛాంగుభళా..."

అవి నాకే చెందాల ఛాంగుభలా...

నా గుండెలోని ఆటుపోటు తగ్గాలా..."

అందరు ఆనందంతో చప్పట్లు కొట్టారు.

"శభాష్ బామ్మర్ది... మా గొప్పగా సెప్పావ్! మన సినిమాలకి పాటలు నువ్వే రాసెయ్... ఈయనేమో కవిత్వం ఎక్కుపెట్టేస్తున్నాడు..." అన్నాడు భేతాళరావు.


"ఊ... మిగతా కథ చెప్పు" అన్నాడు ఎల్లారావు.

చంచలరావు చెప్పడం మొదలుబెట్టాడు.

"ఒకరోజు రాధ బజారుకి వెళ్తుంటే ఒక దొంగ ఆమె చేతిలోంచి పర్సు లాక్కుని పారి పోతుంటాడు. అప్పుడు వాడిని తరిమి పట్టు కుంటాడు గోపీ..."

"అప్పుడు దొంగకీ గోపీకి హోరా హోరీ పోట్లాట జరుగుతుంది. గోపీ దొంగని చిత క్కొట్టి పర్సుని రాధకి తెచ్చిఇస్తాడు.

రాధ అప్పట్నుండి గోపీని ప్రేమిస్తుంది... అంతేనా?" అన్నాడు అసిస్టెంటు డైరెక్టర్ పుల్లారావ్.



అంతేనన్నట్టు తలవూపాడు చంచలరావు.

లిల్లీ కిచకిచా నవ్వింది.

"చూడు బాబూ! అలాకంటే ఇంకోలా చెప్తే బాగుంటుంది... రాధని నలుగురు గూండాలు ఎత్తుకెళ్ళి ఓ గుహలో రేప్ చేయడానికి శత విధాల ప్రయత్నిస్తుంటారు" అన్నాడు డైరెక్టరు ఎల్లారావు.

నలుగురు గూండాలైతే అంత ఇదిగా ప్రయ త్నించడం ఏంటండీ... ఈజీగానే రేప్ చెయ్యొ చ్చుగా...!" చంచలరావు అమాయకంగా ప్రశ్నించాడు.



అతని అమాయకత్వానికి అందరు ఘొల్లున నవ్వారు. లిల్లీ కిచకిచా నవ్వింది.

ఎల్లారావుకి కోపం వచ్చింది.

"హీరోయన్‌ని నీ యిష్టం వచ్చినట్లు రేప్ చేయించేస్తే ఇంక కథేం వుంటుందయ్యా?... ఆc! ఆ నలుగురు గూండాలు రేప్ చేయడానికి ప్రయత్నిస్తుండగా గోపీ అక్కడికి వచ్చి గూండా లతో కరాటే స్టైయిల్లో ఫైటింగ్ చేసి చావగొట్టి రాధని రక్షిస్తాడు... ఇదీ కథ..." అన్నాడు ఎల్లారావు ఊపిరి తీస్కుంటూ.

"శభాష్! సూడు రైటరూ!... కత ఇలా బాగుంది. ఇలాగైతే మన సిన్మాలో ఓ రేపుసీను కూడా వుంటుంది. మరి అక్కడినుంచి మిగతా కత నువ్వు చెప్పు..." అన్నాడు భేతాళరావు.

చంచలరావు కథ కంటిన్యూ చేశాడు.

"రాధని రౌడీలబారినుండి రక్షించిన గోపీ ఆమెని ఇంటిదగ్గర దిగబెట్టాడు. ఆ సమయం లో ఇంటిదగ్గర రాధ తల్లి మంచంమీద దగ్గు తూ వుంటుంది. రాధ గోపీని తల్లికి పరిచయం చేసి తనను రౌడీలనుండి ఎలా రక్షించాడో చెప్తుంది.

"బాబూ... ఇంక మా రాధకి నువ్వున్నావ్. నేనింక నిక్షేపంగా కళ్ళు మూస్తాన"ని రాధతల్లి రాధచేతిని గోపీచేతిలో పెట్టి కళ్ళు మూస్తుంది.

దిక్కులేని రాధని గోపీ ఇంటికి తీసుకెళ్ళాడు.

వాళ్ళని ఇంట్లోకి రానివ్వరు గోపీ తల్లీ

తండ్రీ.

గోపీ 'నీ ఆస్తిలో చిల్లిగవ్వ అక్కర్లేదు' అని రాధతో కలిసి ఊరిబయట గుడిసెలో వుండి ఊళ్ళో మిరపకాయ బజ్జీలమ్ముకుంటూ రాధని పోషిస్తుంటాడు..."

మధ్యలో భేతాళరావు అడ్డు తగిలాడు.


"కథ ఇలా సాఫీగా సాగిపోతే ఎలా... బోల్డన్ని కష్టాలు వుండాల... సినిమా చూసే ఆడాళ్ళ కళ్ళల్లో జమ్మని నీళ్ళు తిరిగిపోవాల... అప్పుడు పిచ్చరు హిట్టవుద్ది."

"హీరోయిన్‌కి హీరోకి మనస్పర్థలు వచ్చి విడిపోవాలి" అన్నాడు కూర్మారావు.

చంచల్రావు నిమిషంసేపు ఆలోచించి తల విదిలించాడు.

"నే చెప్పనా?... హీరోయిన్ తండ్రి ఒకప్పుడు హత్య చేయబడతాడు. ఆ హత్య చేసింది హీరో తండ్రే అని హీరోయిన్‌కి తెలుస్తుంది. అంతే, రాధ గోపీని వదిలిపెట్టి ఇంకో ఇంట్లో పని మనిషిగా చేర్తుంది. సుకుమారమైన రాధ అంట్లు తోముతుంటే ప్రేక్షకుల కళ్ళనుండి కన్నీళ్ళు రాకమానవు.." అన్నాడు శంభులింగం.

"అంతేకాదు... రాధ అనుకున్నట్టు తన తండ్రిని గోపీ తండ్రి చంపడు. అసలు హంతకుడు వేరే వుంటాడు... గోపీ ఆ రహస్యాన్ని ఛేదించి అసలు హంతకుడిని పోలీసులకి పట్టిస్తాడు. రాధ గోపీ కలుస్తారు" అన్నాడు కూర్మారావు ఉత్సాహంగా.



"శభాష్... శభాష్... మరిక గోపీ తల్లి దండ్రుల్ని ఎలా వప్పించి రాధని పెళ్ళి చేస్కుంటాడో నువ్వు చెప్పవయ్యా రైటరూ..." అన్నాడు భేతాళరావు.

చంచల్రావు మళ్ళీ కథని కంటిన్యూ చేశాడు.... దానికి చుట్టూ చేరినవాళ్ళు కొంత కొంత కలుపుతూ వచ్చారు. కథని పూర్తిగా షేపుకి తీసుకు రావడానికి ఒక వారం రోజులు పట్టింది.

చంచల్రావు భేతాళరావుని కథకి డబ్బులు అడిగాడు.

"సినిమా రిలీజయ్యాక చూద్దాంలే..." అన్నాడు భేతాళరావు.

రెండు నెలల్లో షూటింగ్, డబ్బింగ్, రీరికార్డింగ్ అన్నీ పూర్తిచేసుకుని సినిమా రిలీజైంది.

మొదటిరోజు మొదటాటకి వెళ్ళిన చంచల్రావు దంగైపోయాడు.

సినిమా కథ ఆండాళ్ళమ్మ అని టైటిల్స్‌లో వేశారు.

ఆ రోజు భేతాళరావు ద్వారాకా హోటల్లో వున్నాడని తెలిసిన చంచల్రావు అతని దగ్గరకి పరుగెత్తుకు వెళ్ళి-

"అన్యాయం... అక్రమం... టైటిల్స్‌లో నా పేరు లేదు..." అని అరిచాడు.

"సాల్లేవయ్యా... ఎవరైనా వింటే నవ్వుతారు. అసలు కథ నువ్వెక్కడ చెప్పావనీ... మొత్తం పాయింట్లన్నీ నేనూ, నా బామ్మర్దీ, తమ్ముడూ, డైరెక్టరూ, అసిస్టెంటుడైరెక్టరూ మేమంతా కలిసి అందించినవేగా... అలా పాయింట్లన్నీ అందిస్తే కతలెవరైనా చెప్తారు. ఈ మాత్రం దానిని నీపేరు కూడా వెయ్యాలా? అందుకే మా యావిడ పేరును వేశాను... ఏదో ఒక వారంరోజులు మా చుట్టూ తిరిగావ్ కదా! దానికి ఓ నాలుగొందలుంచు." అంటూ జేబులోంచి పర్సు తీశాడు భేతాళరావు.

చంచల్రావు తెల్లబోయాడు.

✦ ✦ ✦

(ఇది కేవలం సరదాకి రాసిన కథ. అంతేకాని ఎవరినీ ఉద్దేశించి రాసింది మాత్రం కాదు)



రింగ్‌లెట్...రింగ్‌లెట్...బ్నిం



లాస్ట్ మంత్ అంతా శిథిల జీవితానికి మధుర ప్రభాతం ఏర్పడ్డ కథా ... కమామీషు ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళ్ళాక తిరిగి రావాలనే అనిపించట్లేదు. మళ్ళీ ఆ బాల్యం మళ్ళీ ఆ బెరుకూ బిడియం అలాగే ఉండిపోతే బాగుం డనిపిస్తుంది.

ఇప్పటికీ బాపూ రమణ గారిని చూస్తే ఆ బె.బి.లు. అలానే ఉంటాయి. ఇప్పుడు వారు మా ఇంటికి వచ్చినా నేను చెన్నైలో వారింటికి వెళ్ళినా... అదే థ్రిల్లు. కళ్ళు చూస్తూనే ఉంటాయి. చెవులు వాటి పని అవి చేస్తూనే ఉంటాయి. మెదడు ఆడియో, వీడియోల్ని రికార్డు చేస్తూనే ఉంటుంది. కానీ మనస్సు చేస్తోన్న ఆనందతాండవాన్ని అదుపు చెయ్య లేము. చెయ్యాలనీ తెలియదు.

అలా.... ఆత్రేయపురంలో ఆయుర్వేద డాక్టరు గారి ఇల్లు థ్రిల్లైపోయినా ఆ రోజు బాపు గారితో వచ్చిన లుంగీ పెద్దాయన్ని పరిచయం చేసినపుడు నేను కెవ్వుమన్నది ఎందుకో మీ అందరికీ తెల్సిపోయుంటుంది గానీ, నా కేక నా కంట్రోల్లో లేదు.

రమణ గారిని నేనంతకు ముందు ఫొటోల్లో చూడలేదు. బాపూ గారి కన్నా, ఎక్కువ పుస్తక పరిచయం నాకు రమణ గారితోనే. ఆయన నా ఫేవరెట్ రైటర్. అసలు ఫేవరెట్ అనే పదం ఎంత చిన్న పదమో. ఇంత పెద్ద ప్రేమకి గౌరవానికి, ఆరాధనకి, అభిమానానికి ఫేవ రెట్ అనే నాలుగు అక్షరాల్లో సరిపెట్టేయడం... కాంట్ బట్ !!

మా వీధిలో మా ఇంట్లో, మాఇంట్లోనే .... ఎక్కువ శాతం ఉండే మా వీధిలో పిల్లలకి బుడుగు కంఠతా వచ్చు. ఋణానందలహరి, రాజకీయ బేతాళ పంచవింశతి విక్రమార్కుడి మార్కు సింహాసనం కథలు, ఇవన్నీ క్విజ్ పెట్టినా పోటాపోటీగా కొటేషన్లు అప్పచెప్పేసే నాలెడ్జ్ ఉండేది మాకందరికీ.

ఆయన పేరు ముళ్ళపూడి వెంకట రమణ... అని తెలియని వయస్సులో కూడా ఆ రచనలు మమ్మల్ని ఆవహించాయి. బాపు గారి బొమ్మలు గోదావరిలో పడ్డప్పుడు దొరికిన పడవైతే .... రమణ గారు అక్షరాల ఇసుకలో పిచ్చిక గూళ్ళు తొక్కుకుంటూ నడుస్తున్నప్పటికి పరిచయమైన కేరింతల రాదారి.

'ఎమ్వీ రమేషూ' అని గట్టిగా అరిచాను.

రమణ గారికి దణ్ణం పెట్టాలన్న ధ్యాసే లేకుండా...

> బాపుగారి బొమ్మలు గోదావరిలో పడ్డప్పుడు దొరికిన పడవైతే .... రమణగారు అక్షరాల ఇసుకలో పిచ్చిక గూళ్ళు తొక్కుకుంటూ నడుస్తున్నప్పటికి పరిచయమైన కేరింతల రాదారి.

నిజం చెప్పాలంటే చాలాసేపు మాట్లాడ్డం అయ్యాక నా వాగుడుని షేర్ చేస్కుంటారని రమణ గారిని అడ్డేస్తూ ..... "ఈయన రమణ గారు ....." అని నాకు పరిచయం చేస్తున్న వాక్యం పూర్తి కాకుండానే కెవ్వున అరిచి ఎమ్వీ రమేష్‌ని పిలిచేశాను.

మా ఎదురింటికి పక్కింట్లో ఉండే ఎమ్వీ రమేష్ రమణ గారి పుస్తకాల్లో నాకు సహా ధ్యాయి, రచయిత.

మేమిద్దరం బాపు రమణలని ఉపాసించి వారినే అనుసరించేస్తూ (స్నేహలత అనే లిఖిత పత్రిక స్థాపించి నడుపుతున్నాం. ఆయన రైటరు నేను బొమ్మలుగాణ్ణి. (అచ్చం బాపూ రమణలు కూడా ఇలాగే 'ఉదయభాను' అనే రిటెన్ మ్యాగజైన్ నడిపారని చదివాం. ఆ ఐడి యాని కూడా తూచా తప్పకుండా కాపీ కొట్ట వలెనని కాబోలు).

అతను రావడం – "రమణ గారట .... ముళ్ళపూడి వెంకట రమణ గారు అని యాజ్ యూజువల్‌గా బాపుగారిని పరిచయం చేయా లని స్పృహ లేకుండా వాగేశాను.

ఆ తరువాత ఎమ్వీ రమేష్ ఏం మాట్లాడాడో నాకు వినిపించలేదు. పాపం ఆయనకి సుత్తేసే స్తున్నాడేమో అనిపించలేదు.

మనం ఎంత దుర్మార్గులమంటే మన తప్పు మనం తెల్సుకోలేం కదా!

బాపూ, రమణ గార్లని పక్కనున్న సీతా రాముడు గారిని అప్పటికీ నేనెంత బుర్ర తీనేసుంటానో నాకప్పట్లో తెలీదు.

ఇన్నాళ్ళ సాంగత్యంలో బాపూ, రమణ గార్లకి ఏ విషయం వినడానికి చిరాకో (పొగ డ్తలు, అనవసరమైన వాళ్ళ గురించి కామెం ట్స్, అతి మర్యాదలాంటివి) బాగా తెలుసొ చ్చాయి.

నిజానికి మనకి వయసొచ్చాక అలాగే అలాంటి చిరాకు రప్పిస్తాయి.

మన తెలివి తేటలు పెరిగే కొద్దీ కొత్త చిరా కులు, కొత్త ప్రేమలు పెరుగుతుంటాయి. నేను వెల్ బిహేవియర్‌గా మేకప్ వేస్కోవడానికి ఇంకా టైం తీస్కుంటూనే వున్నాను. నాకు మంచి మార్కులే పడుతున్నాయి.

ముఖ్యంగా బాపూ రమణ గార్ల నుంచి ఇంకా నేను ఎంతమందిని చూసో "ఒరులే పని చేస్తే మనకి చిరాకు పుడుతుందో అలాంటి అప్రియమైన పనులు మానేయడం ప్రయత్ని స్తూనే ఉన్నాను.

వచ్చేసారి ఏం చెప్తానో నాకే సస్పెన్స్!!



అజయలక్ష్మిరాజు

పెళ్ళిఫోటో

సీరియల్

"ఓస్! అవును కదా! కాస్త కన్ఫ్యూజ్ అయ్యాను. సాధారణంగా మన్మథరావు లాంటి పేర్లు కుర్రాళ్ళకుంటాయి కదా! మరీ ఈ కాలంలో కూడా మీ అబ్బాయికి హనుమంతు అని పాతపేరు పెట్టారెందుకని?" పళ్ళన్నీ బయటపెట్టి నవ్వేస్తూ అన్నాడు మూర్తి.

"అపరాధం అపరాధం" అంటూ చెంపలేసుకుని ఆ పేరు పెట్టటానికి జరిగిన కథా కమామిషు మొత్తం చెప్పేశారు భార్యాభర్తలిద్దరూ.

చెప్పి అయిదు నిమిషాలయినా కాకముందే అదికాదు హనుమంతుగారూ! అంటూ మన్మథరావునుద్దేశించి మాట్లాడుతుంటే...

"చూడండి! అమ్మాయిని త్వరగా పిలిపించండి. నాకవతల ఓ ముఖ్యమైన పనుంది వెళ్ళాలి" అన్నాడు హనుమంతు కోపాన్ని అణుచుకుంటూ.

కళావతి వచ్చి ఎదురుగా వున్నకుర్చీలో కూర్చుంది.

"అమ్మాయి బాగుంది కదా! నచ్చిందని చెప్పెయ్యనా... ముహూర్తాలు పెట్టుకుందాం" అంటూ మన్మథరావు కొడుకు చెవిలో గుసగుసలాడాడు.

"నచ్చాల్సింది నాకు. నువ్వు కొంచెం సేపు సైలెంటుగా వుంటే బావుంటుంది" తండ్రితో అని... "చూడండి! మీ అమ్మాయితో ఓ ఐదు నిమిషాలు పర్సనల్‌గా మాట్లాడాలి మీరొప్పుకుంటేనే సుమా"అన్నాడు గంభీరంగా మొహం పెట్టి.

"దానికేముందండీ! మన్మథరావుగారూ! ఈ రోజుల్లో ఇలా మాట్లాడుకోవటం మామూలే!" అన్నాడు మూర్తి.

"మన్మథరావు కాదండీ! హనుమంతు! హనుమంతు" అంది కళావతి తల్లి కమలమ్మ ఒత్తి పలుకుతూ.

"ఓ సారీ!... అలా లాన్‌లో కెళ్ళి కూర్చుని మాట్లాడుకోండి బాబూ" అన్నాడు మూర్తి.

"ఏదైనా అడగాలనుకుంటున్నారా?" అంది కళావతి నవ్వుతూ.

"మీరెవరినైనాప్రేమించారా?" అడిగాడు హనుమంతు.

"లేదండీ! మీరు ప్రేమించారా?"

"లేదు! భవిష్యత్తులో ప్రేమించాలనుకుంటున్నాను."

"అలాగా! ఎవర్ని?"

"తెలీదు."

"పెళ్ళయ్యాక భార్యను ప్రేమించాలనుకుంటున్నారా?"

"నాన్సెన్స్! భార్యను ప్రేమించటమేమిటి?"


"మరి?"

"ఓపెన్‌గాచెబుతాను. నాకీ పెళ్ళి ఇష్టం లేదు. అలా అన్నానని, మీరు అందంగా లేరనో, మరే కారణమో కాదు. ప్రతివారికి ఓ జీవిత ధ్యేయం అంటూ వుంటుందికదా! నా జీవితధ్యేయం ఒక అందమైన అమ్మాయిని ప్రేమించి ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలి. ఈ పెద్దలున్నారే పిల్లల మనసులుతెలుసుకోకుండా ఏదేదో అజమాయిషీలు చేస్తూ పెత్తనాలు చెలాయించాలని చూస్తుంటారు. అలాంటి ఈ ప్రయత్నమే ఈ పెళ్ళిచూపులు. మరోసారి చెబుతున్నాను నాకు మీ మీద ద్వేషం లేదు... అయిష్టత లేదు... నా ప్రాబ్లెం చెప్పాను. మీరు నాకో మంచి స్నేహితురాలిగా వుండి 'హెల్ప్' చేస్తారని ఆశిస్తున్నాను..." అన్నాడు హనుమంతు దీర్ఘంగా నిట్టూరుస్తూ.

"నేను మీకే విధంగా సహాయపడగలను?"

జరిగిన కథ: పావని తల్లి పావనిని చాలా కట్టుదిట్టంలో ఉంచుతుంటుంది. ఆమె అన్నయ్యకు మాత్రం చాలా స్వేచ్ఛనిస్తుంటుంది. తల్లి ఇద్దరిపట్ల చూపుతున్న తేడాని భరించలేకుండా వుంటుంది పావని. పావని తండ్రి సుబ్బారావు ఒక నవల రాసి కూతురికి ఇస్తాడు. ఆ నవల కథాంశం తన ప్రేమకథేనని చెప్తాడు. అది పావని చదవడం మొదలెడుతుంది.

-ఇక చదవండి





అడిగింది కళావతి.

"ముందీ పెళ్లిచూపులగోల... నిశ్చయ తాంబూలాలు... ముహూర్తాలు అంటూ మా నాన్న మీ నాన్నల గొడవ తప్పించండి."

"అది మీ చేతుల్లోనే వుంది. ఎలాగూ మీ దగ్గర మొబైల్ ఫోను వుందికదా. అర్జంటుగా ఆఫీసునించి కాల్ వచ్చిందని చెప్పి ముంది క్కడినించి వెళ్ళిపోండి! మిగతా సంగతి నేను చూసుకుంటాను" అంది కళావతి.

"చాలా థాంక్సండీ! ఈ గండంగట్టెక్కించి నందుకు ముందు ముందు మీ సహాయ సహకారాలు నాకు కావాలి.... మనిద్దరం బెస్ట్ ఫ్రెండ్స్." అంటూ గుక్క తిప్పుకోకుండా ఆనందంగా ఊగిపోతూ అన్నాడు హనుమంతు.

అలా పెళ్లిచూపుల తతంగం ముగించుకుని బయటపడ్డాడు హనుమంతు.

ఆ తర్వాత "మా అమ్మాయి ఉద్యోగస్థుల రాయ్యేదాకా పెళ్ళి చేసుకోదట. సారీ" అంటూ కమలమ్మ మన్మథరావుకి ఫోన్‌చేసి చెప్పింది.

ఆ తర్వాత నెలరోజులు మళ్ళీ ఇదుగో ఇలా హనుమంతు కళావతిని కలుసుకున్నారు.

ఆలోచనల్లోంచి తేరుకున్నాడు హనుమంతు. మరుసటిరోజు పార్కులో కలుసుకుందామని కళావతి చెప్పటంతో ఉత్సాహంగా ఆఫీసు అవగానే సాయంత్రం అయిదు గంటలకు పార్కు చేరుకున్నాడు హనుమంతు.

అప్పటికే కళావతి వచ్చి అతనికోసం ఎదురు చూస్తోంది.

"మీరు వచ్చి చాలాసేపైందా? ఇబ్బంది పెట్టానా?" అడిగాడు.

"అవును! నేను టైం విషయంలో చాలా కరెక్టుగా వుంటాను. నాతో స్నేహం చేసినవారు కూడా నాలాగే మెయిన్‌టైన్ చేయ్యాలనుకుంటాను" అంది కాస్తా సీరియస్‌గా మొహం పెట్టి.

"సారీ! సారీ! పార్కులో ఉన్న తర్వాత కాస్త వేరుశెనక్కాయలో బఠానీలో తింటూ మాట్లాడుకుంటే బావుంటుందని వీటికోసం వెళ్ళాను. ఇంతకు ముందయితే పార్కుల్లో బాగా అమ్మేవారు వీటిని. ఇప్పుడు వాటిస్థానంలో మిరపకాయ బజ్జీలు, సమోసాలు, చికెన్, ఫిష్‌కబాబ్‌లు, మంచూరియాలు అమ్ముతున్నారు" అంటూ వేరుశెనక్కాయల పొట్లం కళావతి చేతిలో పెట్టి ప్రక్కన కూర్చున్నాడు.

"నాకాట్టే టైం లేదు. చెప్పండి..." అంది కళావతి.

"చెప్పాల్సింది మీరు. నేను ప్రేమించి పెళ్ళాడాలనుకుంటున్నది కాన్సెప్ట్. సలహోలివ్వాలి" స్టయిల్‌గా తల ఎగరేస్తూ అన్నాడు.

"ఇంతకుముందు ఎవరైనా అమ్మాయిల దృష్టిలో పడ్డారా?" సీరియస్‌గా ప్రశ్నించింది కళావతి చూపుడువేలుతో బుగ్గమీద కొట్టుకుంటూ.

"నా దృష్టిలో అమ్మాయిలు పడ్డారు కానీ అమ్మాయిల దృష్టిలోనేను పడలేదు."

"కారణమేమిటి? మరీ అందవికారంగా లేరే. మరీ అందగత్తెకాకపోయినా ఓ మోస్తరు అమ్మాయి కూడా మీవేపు ఇంట్రస్టుగా చూడ లేదా?... కనీసం మీ ఆఫీసులో పనిచేసే అమ్మాయిలు, మీ ఇంటి ప్రక్కన అమ్మాయిలు, కనీసం మీ పనిపిల్ల... వగైరా వగైరా!"

"మా ఇంటిప్రక్కనున్న అమ్మాయి ఓసారి ఓ వారంరోజులు నావేపు కళ్ళుకలిపి చూసింది. నేనూ చూశాను. ఓ శుభముహుర్తాన ఐ లవ్ యు అందామనుకున్నాను. ఈ లోగా మా మేనమామ మా ఇంటికి వచ్చాడు. ఊరంతా వినబడేలాగా 'ఒరే హనుమంతూ! హనుమంతూ!' అంటూ పెడబొబ్బలతో అరిచేవాడు.



అంతే! ఆ అమ్మాయి మళ్ళీ నావేపు కన్నెత్తి చూడలేదు. ఆ అమ్మాయి చెల్లిని ఆరాతీస్తే మా అక్కకు మొరటు పేర్లంటే చిరాకు అంటూ తేల్చి చెప్పింది. ఉస్సురన్నాను."

"అలాగా! ఈ రోజుకీ మీటింగ్ చాలు. రేపు ఇదే టైంకు ఇక్కడికే రండి" అంది కళావతి.

"అదేమిటి ఒక్కసలహా కూడా ఇవ్వకుండా కోర్టులోలాగా గబుక్కున వాయిదా వేశారేంటి?" నిష్టూరం ధ్వనిస్తూ అన్నాడు.

"చూడండి! నేను మంచి సాంప్రదాయక కుటుంబపు అమ్మాయిని. ఈ రోజుల్లో కాబట్టి సరిపోయింది కానీ మా అమ్మ చిన్నప్పటి రోజుల్లో అసలు పెళ్ళిచూపులే లేవుట. ఏకంగా పెద్దవాళ్ళు చెప్పినట్లు తాళికట్టడమో, కట్టించుకోవటమో... అంతేనట. మా అమ్మ లెక్చరర్ అయినప్పటికీ ఆ భావాలు ఆ ధోరణి ఇంకా పోలేదు. సర్దుకుపోయినట్టు కనిపించినా అప్పుడప్పుడు నస పెడుతుంది."

"నస పెట్టటానికి మీరిపుడు మీ అమ్మగారికి చెప్పి రాలేదు కదా?" అన్నాడు నవ్వుతూ హనుమంతు.

"మీరు పొరపాటు పడుతున్నారు. అమ్మకు చెప్పకుండా నేనే పనీ చెయ్యను. నాకు మన సొప్పదుకూడా. చెప్పే వచ్చాను" అంది.

"ఏమన్నారు?"

"మా అమ్మ పాతధోరణి పోలేదన్నాను కదా! ఆ చొంగ చవలాయ్‌గాడితో పార్కులో కబుర్లేమిటి? త్వరగా అరగంటలో నా ముందుండాలి" అని వార్నింగ్ ఇచ్చింది.

కోపం అణుచుకుంటున్నట్టు గుటక మింగాడు హనుమంతు.

ఒక్క నిమిషం కోపం పెల్లుబికింది. కానీ అంతలోనే తమాయించుకున్నాడు. తనతో ఇంతవరకు ఏ ఆడపిల్ల స్నేహం చెయ్యలేదు. ఈ అమ్మాయి పాపం పెళ్ళిచూపుల్లో ఇష్టం లేదని చెప్పినా, ఏదో సలహాలిస్తానంటూ పిలిచిన చోటుకి వస్తోంది. ఈమెనూ దూరం చేసుకుంటే తన జీవితధ్యేయం నెరవేరదు.


"అలాగే! అలాగే! దయచేసి నాదో విన్నపం. ఇకనించి మీ అమ్మగారు నా గురించి చేసే కామెంట్‌ను... ఉన్నదున్నట్టుగా నా ముందు మాట్లాడకండి. నాక్కొంచెం ఇబ్బందిగా వుంటుంది." చేతులు పిసుక్కుంటూ అన్నాడు.

"అలాగే! కాస్త అటూ యిటూ మార్చి చెబుతానులెండి! రేపు మిమ్మల్ని ఓ చోటుకు తీసికెళతాను. ఇదే టైంకి రండి" అంది కళావతి.

✦✦✦

"ఆ ఫొటోలో నిన్ను ఎత్తుకుని వున్న ఆ యువజంట ఎవరో తెలిసేవరకు మన పెళ్ళి నిశ్చితార్థం జరగదు." అంది శ్రీవల్లి సుబ్బారావుతో సీరియస్‌గా.

"నీకేమైనా పిచ్చిపట్టిందా? దానికీ పెళ్ళికీ లింకు పెడతావేంటి శ్రీవల్లీ! వాళ్ళెవరో తెలీ




దని, గుర్తురావటం లేదనీ అమ్మ నాన్న అంటు న్నారు కదా?" అన్నాడు సుబ్బారావు కాస్త కోపం ధ్వనిస్తూ.

"చూడు సుబ్బూ! ఈ విషయాన్ని అంత తేలిగ్గా వదిలేయదలచుకోలేదు నేను. మొదట్లో నేనూ పెద్దగా పట్టించుకోలేదు. ఏ దూరపు బంధువులో... వీరికి గుర్తు వచ్చుందదను కున్నా. కానీ మీ అమ్మగారు శోకాలు పెడుతూ మీ నాన్న 'లవర్' కొడుకేమోనంటూ అను మానం వ్యక్తపరిచేసరికి... ఇదేదో తేల్చుకోవా ల్సిన విషయమేననిపిస్తోంది."

"హయ్యో! మా అమ్మమాటలను పట్టించు కుని ఆలోచిస్తున్నావా? మా అమ్మకు మా నాన్నగారు మేనక అన్న పేరు సార్థక నామ ధేయం అని ప్రకటించినప్పటినించి... అంటే పెళ్ళయినప్పటి నించి... ఆయన మీద ఈవిడ ప్రతీకారచర్యలు చేపడుతూ ఆయన గింజుకు నేలా చేస్తూనే వుంటుంది. అందులోనూ ఆవిడకు పుట్టెడుచెముడు, అమాయకురాలు కూడాను. ఆమె మాటలు పట్టించుకుని నువ్వి లా అనుమానించటం బాగాలేదు" అన్నాడు సుబ్బారావు అనునయిస్తూ.

"అవుననుకో! కానీ ఆ ఫోటోలో వున్నదెవరు అని తెలుసుకోవాలన్న కుతూహలంగా వుంది. ఇందులో తప్పు లేదుగా"

"తప్పు లేదు!... కానీ ఎవర్ని అడిగి తెలుసు కుంటాం?"



"నేను చెబుతాగా!ఈ పెళ్ళి నిశ్చితార్థం కొన్ని రోజులు వాయిదా వేద్దాం. ఇద్దరం కలిసి ఆ ఫోటోలో వున్న జంట గురించి ఆరా తీద్దాం."

"అదే ఎలాగా? అని!"

"మీరు పుట్టేసరికి మీ అక్కయ్యలు, అన్నయ్య లు బాగా పెద్దవాళ్ళు కదా! వాళ్ళకు తెలిసుం టుందని నా నమ్మకం. ఒక్కోవారం ఒక్కొక్కరి దగ్గరికెళ్ళి ఆ ఫోటో చూపించి ఆరా తీద్దాం. ఎలాగూ నేను వాళ్ళను చూడలేదు. వాళ్ళూ నన్ను చూడలేదు. త్వరలో భార్యాభర్తలమవు తున్న మనం కలిసి వాళ్ళ ఇళ్ళకు వెళితే మనకూ థ్రిల్లింగ్‌గా వుంటుంది. మీ వాళ్ళం దరూ మంచివాళ్ళేనంటుంటారు కదా! వాళ్ళూ మన రాకకు సంతోషిస్తారు. ఆ ఫోటో గురించి కూడా ఎంక్వయిరీ చేద్దాం. ఏమంటావు?... ఇందులో అనటానికింకేమీ లేదు. ఆ ఫోటో గురించి ఆరా తీయాల్సిందే!" అంది శ్రీవల్లి.

'అలాగే'నంటూ ఆమె ముందయితే ఒప్పు కున్నాడు కానీ... ఇలా పెళ్ళి కాకముందే అక్క బావల ఇళ్ళకు, అన్నావదినల ఇళ్ళకు శ్రీవల్లి నెంటేసుకుని వెళ్ళటం... అదీ ఈ ఫోటో ఎవ రిది అని ఎంక్వయిరీ చేయటం... పెద్దవాళ్ళం తా తననే విధంగా అంచనా వేస్తారోనని భయ మేస్తోంది. ఏదైనా సలహా చెబుతాడేమోనని వున్న ఏకైక స్నేహితుడు హనుమంతు నడిగితే వాడి కష్టాలు వాడు చెబుతాడే తప్ప సలహా లిచ్చే స్థితిలో లేదు.

ఆలోచిస్తూ నడుస్తున్న సుబ్బారావు జేబులో మొబైల్ మ్రోగింది.

శ్రీవల్లి ఫోన్ చేసింది.


"ఎక్కడున్నావ్ సుబ్బూ?"

"శుభ్రంగా పిలవలేవా? సుబ్బూ సుబ్బూ అంటూ ఏమిటా పిలుపు. అసలు నువ్వెక్కడి నుంచి చేస్తున్నావో చెప్పు" కోపంగా అడిగాడు.

"నేనా ఇక్కడే ఐస్‌క్రీం పార్లర్‌లో నా ఫ్రెండ్సు మంతా కలిసి వున్నాము. నువ్వెక్కడున్నావు?"

వళ్ళు మండింది సుబ్బారావుకు.

స్నేహితుల మధ్య కూర్చుని తనని సుబ్బూ అని పిలుస్తుంది! **(సశేషం)**



తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవ సంబరాలు





తలిశెట్టి రామారావు అవార్డు గ్రహీత –డా॥రావెళ్ళ శ్రీనివాసరావు

శ్రీతలిశెట్టి రామారావు జయంతిని పురస్కరించుకొని తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవ సంబరాలు నాకు ఒక తీపి గుర్తుగా మిగిలిపోయాయి. రవీంద్రభారతి మినీ హాల్‌లో చల్లని వాతావరణంలో జరిగిన కార్యక్రమం బయటి ఎండ వేడిమిని మరపింపజేసింది.

రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన కార్టూనిస్ట్‌లు తమ మనోభావాలను పంచుకున్నారు. వేదికపై ప్రసంగించిన వారంతా గుర్తుండిపోయే ప్రసంగాలు చేస్తూ చక్కటి సూచనలు అందించారు.

బాలి, శంకు, సత్యమూర్తి లాంటి సీనియర్ కార్టూనిస్ట్‌లను కలుసుకునే భాగ్యం కలిగించిన హాస్యానందం, క్రోక్విల్ అకాడమీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఏటా మెరుగులు దిద్దుకుంటూ ఇంకా ఉన్నతంగా ఈ కార్టూనిస్ట్‌ల దినోత్సవాన్ని జరపాలని కోరుకుంటున్నాను. తనికెళ్ళభరణి చేతుల మీదుగా ఈ సంవత్సరం తలిశెట్టి రామారావు అవార్డు అందుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. **–డా॥ ఆరవెళ్ళ శ్రీనివాసరావు, విజయవాడ.**

హాస్యానందం, క్రోక్విల్ అకాడమీ నిర్వహించిన కార్టూన్ పోటీలో నాకు ద్వితీయ బహుమతి రావడం ఆనందం కలిగించింది.
న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన శ్రీ శంకుగారికి, శ్రీ చంద్రగారికి, మరియు శ్రీరాముగారికి ధన్యవాదాలు. **–రామ్‌శేషు**





కార్టూనిస్ట్‌ల మనోభావాలు





తెలుగు కార్టూనిస్టులు తమపైనే కార్టూన్లు వేసుకొనేంత బలంగా తయారవ్వాలి!

నేటి మన కార్టూనిస్టుల్లో గీతాకారులూ ఉన్నారు, గీతకార్మికులూ ఉన్నారని పిస్తుంటుంది వీరి రేఖ విన్యాసలను చూస్తుంటే. ఒకప్పుడు 'శంఖం'లో పోస్తేనే తీర్థం అన్నట్లు ఉండేవి, ఇప్పుడు మాత్రం హాస్యానందాన్నే ఆసరా చేసుకున్నాయి.

ఏదేమైనప్పటికీ, తమ గీతలతో గిలి గింతలను పెట్టడమే కాక, కాకపుట్టించే పనిమంతులూ,కాకలు తీరిన యోధులు నేడు పత్రికలనేలుతున్నారు. జీతభత్యాల కోసం ఈ కొందరు పనిచేస్తుంటే, గీతభత్యాల కోసం మరెంతమందో మనలను అలరిస్తూ ఈ మధ్యనే చేసుకున్న పండగ 'తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం'.

ఇందులో నాకు ఎన్నో ఆనందకరమైన విషయాలు గోచరించాయి. సభ ఖాళీ అయ్యాక కూడా సభాసదులు సభలో ఇంకా కూర్చొని ఉండడం ఒకటి.

నిర్వాహకులు అదృశ్యంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహింపజేయడం ఇంకొకటి. ఈ కొత్తగా వెలసిన పండగను ఇంకా కొత్తగా జరుపుకోవాలనే ప్రతిపాదనలతోపాటు, అందరి ఆనందాలూ, **హాస్యానందాలు** వెల్లివిరియడం మరోటి!

కీ.శే.తలిశెట్టి వారిని ఎప్పటికీ స్మృతిపథంలో ఉంచుకొనే ఇంత మంచి పండగను కార్టూనిస్టుగా ఎంతో ఆనందించాను. ఇలా ఇలా ఎదుగుతూ, తెలుగు కార్టూనిస్టులు తమ పైనే కార్టూన్లు వేసుకొనేంత బలంగా తయారవ్వాలని ఆశిస్తున్నాను.

- తుంబలి శివాజీ





కథ

డాక్టర్ 'ఫ్రీ'



ఎస్. వెంకటస్వామినాయుడు

"ఏవండీ?... ఏవండోయ్..." అరుచు కుంటూ ఇంట్లోకి వచ్చింది ఎం.ఎం.వీ (మతి మరుపు వాసవి).

"ఎందుకే అంతలా అరుస్తున్నావ్" అన్నాడు భర్త బీకేబీ (బద్ధకాల భద్రం).

"దానికేమో అది ఫ్రీ అంట... దీనికేమో ఇది ఫ్రీ అంట..." చెప్పేసింది చేతులు తిప్పు కుంటూ కంగారుకంగారుగా మరలా ఎక్కడ మర్చిపోతానేమోనని.

"దానికిది!... దీనికిదీ!... అంటున్నావు..... దేనికేది ఫ్రీ...?"

"ఇప్పుడు నేను దేనికేది ఫ్రీయో చెప్పలేదా?"

"ఎక్కడ చెప్పావు? మర్చిపోతావేమోనన్న కంగారులో అసలుది మర్చిపోయావ్"

"అయ్యో! నా మతిమరుపు మండా.. అదే నండీ... అదే... అదే.. దాని పేరు గుర్తుకు రావడం లేదు?..సరేలే పక్కింటి వదినను అడిగి చెప్తానులేండి?..ఇంతకీ చపాతీపిండి, బిస్కట్ ప్యాకెట్ తెమ్మన్నాను తెచ్చారా?.

"అదిగో... బ్యాగ్‌లో"

"ఏవండీ..." మళ్ళీ అరిచింది.

"మళ్ళీ ఏమైందే...?"

"గోధుమ పిండి పాకెట్ కి పెన్... బిస్కట్ పాకెట్‌కి గ్లాస్ బౌల్ ఏదండీ?..."

"బ్యాగ్‌లో లేవా... !"

"లేవు?.!"

"నీ మతిమరుపు నాకూ వచ్చేసినట్లుంది... రేపు వెళ్లినప్పుడు షాపువాడిని అడుగుతాలే"

"రేపు వాడికి గుర్తుంటుందేమిటీ.. లెగండి.. లెగండి?...వెళ్లండి...వెళ్ళి... తెచ్చేయండీ...." అంది సాగతీసుకుంటూ.


"ఇప్పుడా! అంత దూరమా?..వాసవీ.. నీకు తెలుసా? ఇటు ఇరవై... అటు ఇరవై... మొత్తం నలభై కిలోమీటర్లు! అసలే ఆఫీసులో అలిసి పోయాను. దానికి తోడు బద్ధకంగా కూడా ఉందే.". అన్నాడు ఒళ్ళు విరుచుకుంటూ.

"మీకెప్పుడు బద్ధకంగా లేదు గనుక... ఏమో నాకవేమీ తెలీదు.. మీరెళ్ళి తేవల్సిందే" అంటూ మంకుపట్టు పట్టుకూర్చుంది.

"ఇప్పుడేగా వచ్చాను... రేపెళ్ళినప్పుడు తెస్తా లేవే... ప్లీజ్ వాసూ... కాసేపు పడుకోనీయవే" అన్నాడు బద్ధకంగా.

"మీరింట్లో కూర్చుని చేసే పనే ముందట... మీరు వెళ్తారా... నేను వెళ్ళేదా?" కస్సుబుస్సు లాడింది.

"ఏ నక్షత్రంలో పుట్టావో గానీ పట్టుకున్నా




వంటే వదలవు కదా..! సరేలే! నేనే వెళ్తాలే..."

'ఈ 'ఫ్రీ' లు ఎవడు కనిపెట్టాడో గానీ... అయినా ఈ షాపు వాళ్ళు గుర్తుగా ఇచ్చే య్యొచ్చు కదా... ఎవరు మర్చిపోతారా.. నొక్కే ద్దామా అని చూస్తూంటారు' అంటూ నోట్లో గొణుక్కున్నాడు.

ఓ ప్రక్క ఎంఎంపీ మీద కోపంతో... మరో ప్రక్క షాపు కట్టేస్తాడేమోననే కంగారుతో సిటీకీ బయలుదేరాడు బీకేబీ.

తొక్కేది బీసీ నాటి డొక్కు స్కూటర్.

నలభై దాటి స్పీడు వెళ్ళదు. ఒకవేళ ప్రయత్నిస్తే పెద్దగా సౌండ్ చేసి అక్కడే ఆగి పోతుంది. అలాంటి స్కూటర్ మీద గాలి కంటే ముందు వెళ్ళిపోవాలన్నట్టు సిట్టింగ్ ఫోజ్ ఇచ్చి మరీ కూర్చుని డ్రైవ్ చేస్తున్నాడు.



ఈ లోగా బాగా బలిసిన కుక్క ఒకటి అడ్డొచ్చింది. స్కూటర్ స్కిడ్ అయి పడిపోయాడు.

ఇంకా ఎన్నాళ్ళీ వెట్టిచాకిరీ అన్నట్టు తుప్పు పట్టిన స్కూటర్ బాడీని వదిలేసి ఇంజన్ దూరంగా వెళ్ళి పడిపోయింది.

కుక్క మాత్రం దులుపుకుని దర్జాగా వెళ్ళిపోయింది.

ఎవరో అంబులెన్స్ పిలిచి దానిలో కెక్కించి సిటీ తీసుకెళ్ళి... ఎవరూ ఎడ్మిట్ చేసుకోక పోవడంతో ఓ ఈగలు తోలుకునే హాస్పిటల్ లో పాడేసి, అతని సెల్ లో నాలుగైదు నెంబర్లకు ఫోన్ చేసి విషయం చెప్పేసి అక్కడ్నుంచి నిష్క్రమించారు.

✦✦✦

"ఏవండీ..... ఏవండీ .... అప్పుడే మీకు నూరేళ్ళా..." హాస్పిటల్ బెడ్ మీద స్పృహ లేకుండా పడి ఉన్న భర్త మీద పడి ఘొల్లు మంది ఎంఎంపీ.

ఆ అరుపులకి డాక్టర్ జడుసుకుని గుండెల మీద 'తుపుక్'మని ఉమ్ముకుని, నాకు తెలీకుండా ఈయనెప్పుడు పోయాడు అని కంగారు పడి ముక్కు దగ్గర వేలు పెట్టి చూసాడు.

బ్రహ్మాండంగా శ్వాస ఆడుతోంది.

'హమ్మయ్యా...' అనుకుని గుండెల నిండా ఊపిరి తీసుకున్నాడు.

మళ్ళీ "ఏవండీ?.." అరిచింది.

డాక్టర్ ఉలిక్కిపడి.... "అమ్మా అలా అరవకమ్మా.. డాక్టరైనా గానీ నాకూ ఉన్నది చిన్న గుండెకాయే... కంగారు పెట్టి చంపేస్తున్నావు. అసలే నాకు భయమెక్కువ...

"సిస్టర్!... ఈవిడను కాసేపు బయటకెళ్ళి కూర్చోమను. తర్వాత నేను చెప్పినప్పుడు పిలుద్దువుగాని..." అంటూ బీ.కే.బీ ని పరీక్షించి, సిస్టర్‌తో వీళ్ళావిడను పిలువు అన్నాడు డాక్టర్.

సిస్టర్ వాసవిని పిలుచుకుని డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళింది.


"ఏమైంది డాక్టర్! నా పసుపూ కుంకాలు... దేవుడో... " అంటూ మళ్ళీ ఘొల్లుమంది.

"అమ్మా..! నువ్వు ముందా ఏడుపాపితే నేనేమైనా చెప్పగలను..."

ముక్కు చీది పవిటకొంగుకి తుడుచుకుంటూ "సరే అయితే చెప్పండి డాక్టర్" అంది.

"కంగారు పడాల్సిన పనేమీ లేదు. ఆయనకేమీ కాలేదు... కాకపోతే కుడిచేతికి చిన్న హైర్ లైన్ క్రాక్ ఉంది... టెస్టులకి, ట్రీట్‌మెంట్‌కి , రూం రెంట్ కీ అన్నీ కలిపి అరవై వేలు దాకా అవుతుంది. ఏ విషయమూ చెప్తే ట్రీట్‌మెంట్ స్టార్ట్ చేస్తాం."

"అరవై వేలే! గుండెలు బాదుకుని, డాక్టర్! 'ఫ్రీలు' లాంటివేమీ లేవా?" అంటూ నసిగింది.



'పేషెంట్లు జనరల్ గా కన్సెషనో?... డిస్కౌంటో అడగడం విన్నాడు.... మొట్ట మొదటి సారిగా 'ఫ్రీ' అనే సౌండ్ విన్న డాక్టర్కి మనసులో ఏమి మెదిలిందో క్షణాల్లో ఓ 'ఫ్రీ' స్కీం తయారు చేసేసి–

"ఫ్రీ అంటే... ఉన్నాయి గానీ, మొగుడు ట్రీట్‌మెంట్ చేయించుకుంటే... పెళ్లానికి ట్రీట్‌మెంట్ ఫ్రీ! అదే మొగుడూ–పెళ్లాలిద్దరూ ట్రీట్‌మెంట్ చేయించుకున్నారనుకోండి... ఇద్దరు పిల్లలకు ట్రీట్‌మెంట్ ఫ్రీ! అలాగే మొత్తం నలుగురూ ట్రీట్‌మెంట్ చేయించుకుంటే ..."

"ఆc! ఆc... చాలు ...చాలు! డాక్టర్!!" అంది ఎంఎంవీ.



◆◆◆

"ఏమైంది బావా.... ఒకరి తర్వాత ఒకరు హాస్పిటల్‌లో జాయినైపోతున్నారంట?" అడిగాడు బీకేబీని వాళ్ల బావమరిది భాగ్యవంతుల భానోజీరావు (భాభా).

"ఏం చెప్పమంటావురా భాభా! ఫ్రీ గా ఇచ్చే ఓ పెన్ను... ఓ గ్లాస్ బౌల్ కోసం సింహాచలం నుంచి సిటీలోని బిగ్ బజార్ కి పంపించింది మీ చెల్లెలు వాసవీకన్యకాపరమేశ్వరి. ఆ కంగారులో నేను బండి మీంచి స్కిడ్ అయి పడిపోయాను... ఇదిగో ఈ చెయ్యి హెయిర్ లైన్ ఫ్రాక్చర్ అయ్యింది! ఈ లోపు మీ చెల్లెలు వచ్చి డాక్టర్‌ని మీ హాస్పిటల్‌లో 'ఫ్రీ' ఏమీ లేదా డాక్టర్ అని అడిగింది.

అంతే! డాక్టర్ అప్పటివరకూ ఆ హాస్పిటల్‌లో లేని ఓ 'ఫ్రీ' స్కీం క్షణాల్లో క్రియేట్ చేసేసాడు.

"అదేమిటీ!? 'ఫ్రీ' స్కీమా...? ఆశ్చర్యంగా ఉందే!"

"అదే మరి...భర్త చేయించుకుంటే భార్యకి, భార్యభర్తలిద్దరూ చేయించుకుంటే ఇద్దరు పిల్లలకు ట్రీట్‌మెంట్ ఫ్రీ! దెబ్బకు నెల్నాళ్లల్లో ఈగలు తోలుకునే హాస్పిటల్ కాస్తా సంచులతో డబ్బులు నొల్లుకునే స్థాయికి పెరిగిపోయింది. మీ చెల్లి బంగారానికొక్కదానికే 'ఫ్రీ'ల పిచ్చి ఉందనుకున్నాను... ప్రపంచమంతా ఇలాగే తగలడుతోందని, 'ఫ్రీ' అనే పదానికి మాగ్నెటిక్ పవర్ ఉందని ఇప్పుడే తెల్సిందిరా భాభా! మరో విషయమేమిటంటే మేమొచ్చిన తర్వాతే ఈ హాస్పిటల్ దశ తిరిగిందంట... అందుకే మమ్మల్ని డిస్చార్జ్ చేయడంలేదని హాస్పిటల్ వర్గాల ద్వారా వచ్చిన రిపోర్ట్?"

"ఇంతకీ... మా చెల్లెలు దేనికి ఎడ్మిట్ అయ్యింది?"

"నేను చెప్తున్నా వినకుండా ఫ్రీ అన్నారు కదా అని ఏవో టెస్టులు చేయించేసుకుంది 'ఫ్రీ' గా! టెస్టులయితే ఫ్రీయేగానీ మందులు మనమే కొనుక్కోవాలి కదా! దాని బుర్రకి ఆ మాత్రం తెలియక్కర్లేదూ..."


"ఇంతకీ మా అక్కకి ఏదైనా ప్రోబ్లం ఉందన్నారా ??

"ఆc... ఉందంట! తను ఉండాల్సిన వెయిట్ కంటే వెయ్యి గ్రాములు తక్కువ ఉందంట."

"వెయ్యి గ్రాములే......" ఆశ్చర్యంగా అని...

"ఏంటి బావా నువ్వు మరీనూ.....వెయ్యి గ్రాములంటే ఒక్క కేజీ యే కదా !"

"అదే బాబూ.... ఒక్క కేజీ తక్కువైనా హార్ట్‌లో బ్లడ్ పంపింగ్ సిస్టంలో ప్రోబ్లం వచ్చి హార్ట్ లోడ్ తక్కువ తీసుకుంటుదంట... దానివల్ల



ఫ్యూచర్ లో కాంప్లికేషన్స్ ఎక్కువై పోతా యంట... అందుకే మిగతా టెస్టులు కూడా చేసేసి మందులూ అవీ వాడమన్నారు. అరవై వేలతో అయిపోతుందనుకున్న బిల్లు ఇప్పుడు లక్ష రూపాయిలకు చేరుకుంది.."

"అదేంటదీ... ఫ్రీ యే కదా!"

"ట్రీట్‌మెంట్ ఫ్రీయే... మందులకే నలభై వేలయింది."

"మరైతే నిన్ను డిస్చార్జ్ చేసేసి తనను ఎందుకుంచారు?"

"ఈ నెల్లాళ్ళలో మీ చెల్లి బంగారం ఉండాల్సిన వెయిట్ కంటే పది కేజీలు పెరిగిపోయింది... ఇప్పుడు వెయిట్ తగ్గడానికి మందులు వాడుతోంది... అదీ సంగతి!"


ఇంతలో డాక్టర్ వచ్చి–

"ఈయనెవరు?" అడిగాడు.

"ఈయన మా బావమరిది భాగ్యవంతుల భానోజీరావు. ముద్దుగా మేం 'భాభా' అని పిలుస్తుంటామండి! ఏం డాక్టర్?" అడిగాడు డాక్టర్ని టీకేటీ.

'భాగ్యవంతుల అంటే పిక్కలు బాగానే ఉండుంటాయి. మనోడిని ఎలాగైనా సరే ట్రాప్ లోకి లాగెయ్యాలి' అని మనసులో అనుకుని

"ఏమీ లేదూ... చూడు మిస్టర్ 'భాభా'! చాలా సేపటినుండి అబ్జర్వ్ చేస్తున్నాను... చేతులు వణుకుతున్నట్టున్నాయి కదూ మీకు.."



"నాకా...! చేతులా...!! అబ్బే ఏమీ లేదే...!!!" అంటూ చేతులు చూసుకున్నాడు

"స్మోకింగ్ హేబిట్ ఉందా ?"

"లేదే..."

"ఎందుకైన మంచిది ఒకసారి చూపించుకో? భద్రం గారూ మీ బావమరిదికి మన స్కీం గురించి చెప్పలేదా..?"

"ఇంకా చెప్పలేదు సార్!"

"అఁ.... చెప్పడం మర్చిపోయా... ఈ రోజు ప్రొద్దున్నే బోర్డు మీటింగ్ లో మరో స్కీం కూడా అప్రూవ్ చేసేసామయ్యా... మీరెవరినైనా పేషెంట్‌ని ఇంట్రోడ్యూస్ చేస్తే మీకు స్పెషల్ డిస్కౌంట్!... మంచి, మంచి ఆఫర్లూనూ....తర్వాత రూం కి రండి.. డిటైల్స్ ఇస్తాను".


"అలాగే డాక్టర్!"


"మరో విషయం.... రిపోర్ట్స్ చూసాను... వాసవీ మేడం కి అన్నీ బాగానే ఉన్నాయి.. కాకపోతే రెండు రోజులనుంచీ అబ్జర్వ్ చేస్తున్నాను... ఒక్క అర కేజీ ఎక్కువగా ఉంటోందయ్యా.... తగ్గాక పంపించేద్దాం... ఏమంటావ్..." అంటూ సమాధానం కోసం చూడకుండానే వెళ్లిపోయాడు డాక్టర్.

స్టాట్యూలా నిలబడిపోయి డాక్టర్ వెళ్లిన వైపు అదోలాచూస్తూ ఉండిపోయాడు టీకేటీ.

"బావా!ఏమీ అనుకోవద్దు. నేను వెళ్తాను.... ఇక్కడుంటే ఈ డాక్టర్ నాకూ ఏదో రోగం అంటగట్టేలా ఉన్నాడు. అసలే కొత్త స్కీములూ అవీ అంటున్నాడు... అందులోనూ నువ్వు కూడా నన్ను అదోలాచూస్తున్నావు... నాకెందుకో భయంగా ఉంది...మరో చిన్న మాట... చెల్లికి ఈరోజు..... రేపు..... ఏమీ పెట్టకు... లేదంటే ఆ అరకేజీ ఈ జీవితంలో తగ్గదు... తర్వాత నీ ఇష్టం!" ఏదో పాఠం అప్పచెప్పినట్టు చెప్పేసి వెళ్ళిపోయాడు

బద్ధకాల భద్రం మరోసారి నోరెళ్లబెట్టి ఈ సారి భాభా వెళ్ళినవైపు అదోలా చూస్తూ ఉండిపోయాడు.




లాజిక్...లాఫ్!
కవి
సన్నినాలంటే పిచ్చికాదే... శాలువాలు కప్పించుకుంటే ఈ చలికి వెచ్చగా వుంటుందని
మీ ఆవిడ సన్నబడాలంటే వెరీ సింపుల్.. 'చేతిలో' ఆ 'రిమోట్' తీసేస్తే సరి...
TV
వ్యాయామశాల
రోమియో క్లినిక్
ఆ... 'లవ్'లో ఫెయిలైనోడిలా 'రోమియో క్లినిక్' సైన్ బోర్డు రాయించాడంట పిచ్చివాడు..



పబ్లిక్ టాక్!

కామెడీ నచ్చే వాళ్ళకు 'రామాచారి'

యస్.పి.ఎంటర్‌ప్రైజెస్ వంటి మంచి సంస్థ నుండి వచ్చిన సాధారణ చిత్రం డ్రామాచారి... సారీ 'రామాచారి'.

వేణుని హీరోగా పరిచయం చేసిన 'స్వయం వరం', చిరునవ్వుతో, కళ్యాణ రాముడు, వంటి మంచి కుటుంబ కథాచిత్రాలను నిర్మించిన సంస్థ ఈసారి కేవలం కామెడీ మీదే ఆధారపడి చిత్రం నిర్మించింది.

వేణుకి హీరోగా రెండోసారి లైఫ్ ఇవ్వడానికి జరిగిన ప్రయత్నంగా తెలుస్తుంది. ఈ మధ్య స్పెషల్ ఎపియరెన్స్ అంటూ ఒక జూనియర్ ఆర్టిస్ట్ స్థాయికి తన ఇమేజ్‌ను చేజేతులా దిగజార్చుకున్న హీరో వేణు.

కామెడీ హీరోగా ఇమేజ్‌ను సంపాదిం చాలని యస్.పి. ఎంటర్‌ప్రైజెస్ సంస్థ చేసిన ప్రయత్నంలో కథపై, స్క్రీన్‌ప్లేపై అసలు ఇంట్ర స్టు చూపించలేదు.

కథ విషయానికి వస్తే పోలీస్ డాగ్‌ట్రైనర్, చంద్రమోహన్ కొడుకు వేణు ఎప్పటికైనా ఎస్.ఐ అవ్వాలన్న యాంబిషన్‌తో ఉంటాడు.

చంద్రమోహన్ కూతుర్ని లేవదీసుకు వెళ్ళి పెళ్ళి చేసుకున్న ఎస్. ఐ బ్రహ్మానందం అంటే చంద్రమోహన్‌కు పడదు.

గతంలో సెంట్రల్ హోమ్ మినిష్టరుగా ఉన్న బాలయ్య కారణంగా ఉగ్రవాది నాయకుడు అరెస్టు కాబడతాడు. కాలక్రమంలో బాలయ్య ఎ.పి. సి.ఎం అవుతాడు.

బాలయ్యను చంపడానికి ఉగ్రవాది డి.ఎస్. పి. సహాయంతో జైల్లో ఉండి ప్లాన్‌లు వేస్తుం టాడు. యాక్సిడెంటల్‌గా హీరో వేణు వాటిని భగ్నం చేస్తుంటాడు. దాంతో వేణుపై డి.ఎస్. పి. కోపం పెంచుకుంటాడు.

వేణు అంటే అసలు పడని అతని బావ బ్రహ్మానందం, వేణుని ఎస్.ఐ. కాకుండా అడ్డు పడుతుంటాడు. కమలిని ముఖర్జీని చూసిన వేణు లవ్‌లో పడతాడు. కమలినికి చెందిన ఫ్లాట్‌లో ఉగ్రవాదులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అని అద్దెకు దిగుతారు.

హాస్పిటల్‌లో బాంబింగ్ జరుగకుండా పోలీస్ డాగ్, వేణు కాపాడతారు.

చంద్రమోహన్ వెళ్ళకుండా కొడుకుని పంపి నందుకు చంద్రమోహన్‌ని, ఎల్బీ శ్రీరామ్‌ని సస్పెండ్ చేస్తారు.

దాంతో అంతా కలసి ఒక ప్రైవేట్ డిటెక్టివ్ సంస్థను వేణు ప్రారంభిస్తాడు. ముఖ్యమంత్రిని చంపాలని స్కూల్‌లో బాంబింగ్ జరిగినప్పుడు వేణు కాపాడతాడు. దాంతో అతని పేరు డిటెక్టివ్ సంస్థ పేరు మారుమ్రోగుతుంది.

కమలిన ఫ్లాట్‌లో ఉన్న ఉగ్రవాదులు పోలీ సులకు దొరకడంతో డి.ఎస్.పి కమలినిని టార్చర్ చేస్తుంటే, వేణు విడిపించుకుపోతాడు.

వేణుపై షూట్ ఎట్‌సైట్ ఆర్డర్ ముఖ్య మంత్రి ఇస్తారు.

జైలు నుండి తప్పించుకున్న ఉగ్రవాది నాయకుడు డి.ఎస్.పి సహాయంతో ముఖ్య మంత్రిని చంపాలనుకుంటే వేణు ఇద్దర్ని చంపి ముఖ్యమంత్రిని కాపాడతాడు.

ఈ సినిమా సీరియస్ సబ్జెక్టుని వినోదంగా మార్చడంతో కథ థీమ్ దెబ్బతింది.

హనుమాన్ జంక్షన్ చిత్రంలో ఎల్బీ శ్రీరామ్ వేణు కామెడీ సీన్స్ సక్సెస్ కావడంతో మళ్ళీ ఈ చిత్రంలో వారి కాంబినేషన్ రిపీట్ చేయిం చినట్టుంది.

బాంబింగ్ జరిగి హాస్పిటల్‌లో రోగులు అవస్థలు పడుతుంటే అక్కడ హీరో కామెడీ చేయడం ఎబ్బెట్టుగా ఉంది.

వేణు తెలియకుండానే ఎన్నో మంచి పనులు చేసినా ఎస్.పి. తిడుతూనే ఉండడం విసు కు తెప్పిస్తుంది.

క్లైమాక్స్‌లో ముఖ్యమంత్రికి బుల్లెట్ తగిలి తీవ్రగాయం అయ్యి ఉంటే ఆ సమయంలో కూడా కామెడీ డైలాగులు వేణుతో పలికిం చడం అసలు బాగోలేదు.

కామెడీ హీరోగా పనికి వస్తాడని వేణు నిరూపించిన చిత్రం ఇది. హీరోయిన్ పాత్ర నిడివి పెంచుంటే బాగుండేది.

కమలినిని రోమాంటిక్‌గా చూపించడం కొంతలో కొంత బెటర్.

ఎస్.పి సంస్థ పాత చిత్రాల స్థాయిలో సంగీతం లేదు. ముందే చెప్పినట్టు స్క్రీన్‌ప్లే విషయంలో జాగ్రత్త వహిస్తే దర్శకునికి భవి ష్యత్తు ఉంటుంది.

కామెడీ నచ్చే వాళ్ళకు ఈ చిత్రం నచ్చి తీరుతుంది. అంతే.

చంద్రశేఖర్ త్యాడి

కథ

అయ్యో పాపం... అప్పారావు

శ్రేష్ఠి శేషగిరి

కొన్ని సందర్భాలలో లేక కొందరు వ్యక్తులను చూసినప్పుడు మనసుకు అయ్యోపాపం అనిపిస్తుంది. వారిని ఓదార్చాలని వారి సమస్యని పరిష్కరించాలని చాలా కొద్దిమందికి మాత్రమే తపన ఉంటుంది.

ఆ కొద్దిమందిలో ఒకడే 'అయ్యోపాపం అప్పారావు'.

అతనింటి పేరు అయ్యోపాపంగా స్థిరపడడానికి కారణమేమనగా అతనికి ఎప్పుడైనా ఎక్కడైనా అయ్యోపాపం అని అనిపించే వ్యక్తిగానీ, పరిస్థితి గానీ, సందర్భంగానీ కనిపిస్తే చాలు. అతని మనసు మూసీనదిలా మారిపోతుంది. అతని కదే వీక్‌నెస్. ఆ వీక్‌నెస్ కారణంగానే అతనికా ఇంటిపేరు స్థిరపడిపోయింది పాపం.

ఎవరికి ఏ అవసరం వచ్చినా సరే పిలిచినా, పిలవకున్నా, అడిగినా, అడుగకున్నా సరే అక్కడ ప్రత్యక్షమైపోతాడు అయ్యోపాపం అప్పారావు.

మే ఐ హెల్ప్ యూ అంటూ వారి మధ్యకు దూరి ఆ సమస్యని పరిష్కరించాలనుకుంటాడు. కానీ అదేంటో అతని దురదృష్టం. ఎప్పుడూ అతననుకున్నట్లు కాక సీన్ రివర్స్‌లో జరుగుతుంది. అవతలి వారికి అయ్యోపాపం అని ఏదో మంచి చేయబోతే అది కాస్తా ఆర్నెల్ల శనిలా అతనికే చుట్టుకుంటూ ఉంటుంది. అదెలాగంటే...


ఓసారి అప్పారావు ఆఫీసు నుండి ఇంటికి వస్తూండగా ఓ ఇంటిముందు ఎవరో యువకుడు బైకు తాళం తీయడానికి నానా ఇబ్బంది పడుతూ కనిపించాడు.

చాలా సేపటినుండి అతన్ని గమనిస్తున్న అప్పారావుకు అక్కడేదో తన అవసరముందనిపించింది. వెంటనే అతను ఓ తాళాలు బాగుచేసేవాడిని పట్టుకెళ్ళి ఆ బండి తాళం చెవి తయారుచేయించి మరీ ఆ బండి స్టార్ట్ అయ్యేలా చేశాడు. తీరా తెల్సిందేంటంటే ఆ బండి ఆ యువకుడిది కాదని అతను దొంగనీ తను చేసిన పని వల్ల వాడు ఎంచక్కా ఆ బండి కొట్టుకుపోయాడనీ.

అది తెల్సిన ఆ బండి యజమాని అప్పారావుకూ, ఆ దొంగకూ లింకులున్నాయని భావించి నాలుగు తగిలించబోతే అతను వెంటనే ఇక అక్కడుండడం డేంజరని గ్రహించి 'జంపు జిలాని' మంత్రం ఊహించాడు మనసులో. అంతే క్షణాలలో అక్కడి నుండి మాయం.



ఇంకొకసారి ఏం జరిగిందంటే అప్పారావు ఆఫీసుకెళ్తుండగా తను ప్రయాణించే బస్సులో ఉన్నట్లుండి ఏదో అలజడి మొదలైంది. ఎవరో యువతి మరో మహిళ పర్సు దొంగలించిందని ఆమెను అందరూ కలిసి కొట్టబోయారు ఒక్కసారిగా.



అది చూచిన అప్పారావుకు అయ్యోపాపం అనిపించింది.

అతను 'ఆగండీ' అంటూ వాళ్ళ మధ్యలో దూరి వాళ్ళకు అడ్డుపడ్డాడు.

"ఈమె దొంగ కాదు. నాకు బాగా తెలుసు. ఈమెని నేను ఎన్నో ఏళ్ళుగా ఎరుగుదును. అలాంటిది కానే కాదు. నన్ను నమ్మండి." అంటూ తన పెద్దరికంతో ఆమెను కాపాడాడు.

సరిగ్గా ఆ బస్సులోనే అప్పారావు పక్కింట్లో ఉండే రామారావు భార్య కూడా ప్రయాణిస్తూంది. ఆమె వెళ్ళి జరిగిందంతా అప్పారావు భార్యకు ఊదేసింది.

అంతే. అప్పారావు కొంప కొల్లేరైంది.

"ఎవరామె....? ఆమెకు మీకు ఏంటి సంబంధం? ఎప్పటి నుండి నడుస్తుందీ వ్యవహారం? అని అప్పారావుని ఎడాపెడా ప్రశ్నలను, బాణాలను సంధించి అతన్ని నిలువెల్లా గాయపరిచింది అతని భార్య.

ఆ బాధనుండి కోలుకోవడానికి చాలా కాలం పట్టిందతనికి.

మరోసారి సెకెండ్ షో చూసి ఇంటి కొస్తుండగా రోడ్డుమీద ఎవరో యువతీ యువకులు ఘర్షణ పడుతూ కనిపించారతనికి.

చాలా దూరం నుండి, చాలాసేపటినుండి వారినే గమనిస్తున్న అప్పారావుకు అక్కడ 'అయ్యోపాపం' అనే సందర్భమూ, విషయము కనిపించాయి.

"ఏం జరిగిందీ?..." అంటూ ఎంటరైపోయాడు కొశ్చన్ మార్క్ మొహం వేసుకుని అప్పారావు.

"ఎవడివయ్యా?" అందా యువతి. మంచీ మర్యాద లేకుండా మొహాన్నే!

"నేనా? నా పేరు అప్పారావు. నన్నంతా అయ్యోపాపం అప్పారావు అంటారు. అని తనని తాను పరిచయం చేసుకున్నాడు అప్పారావు. అదేదో తాను కౌన్‌బనేగా కరోడ్‌పతిలో మై అమితాబ్ బచ్చన్ బోల్ రహాహూ. అనే లెవెల్లో బిల్డప్ ఇచ్చి.

అతనిని ఎగాదిగా చూసిన ఆ యువతి "అలాగా అయితే నీకు ఇక్కడేం పని?" అని అడిగింది చిరాగ్గా మొహం పెట్టుకుని.

"మీరేదో విషయంలో ఘర్షణ పడుతున్నట్లు కనిపిస్తే అదేంటో తెలుసుకోవాలనే ఆదుర్దాతో వచ్చా. అసలు ఇంతకు ఎవరు మీరు?... ఎందుకు ఘర్షణ పడుతున్నారు?" అని అడిగాడు.

ఆ యువతి అతని మాటలు లెక్క చేయకుండా మళ్ళీ పక్కనున్న యువకుడితో గొడవ పడుతోంది.

"హలో.... ఎక్స్‌క్యూజ్‌మీ! ఇక్కడ నేనున్నాను. కాస్త నాకు విషయమేంటో చెప్పండి. మీరు ఎవరు? ఎందుకిలా వాదించుకుంటున్నారు?"

"సమస్యా లేదు. పాడు లేదు. ఎల్లెల్లవయ్యా" అంటూ ఆ యువకుడు మళ్ళీ ఆ యువతితో ఘర్షణకు దిగాడు.

ఆ గొడవ తగ్గలేదు సరికదా చినికి చినికి గాలివానైంది.

అప్పారావు ఇద్దరి మధ్యలో ఇరుక్కు



పోయాడు. ఎరక్కపోయి వచ్చి ఇరుక్కుపోవడ మంటే ఏంటో అతనికి అప్పుడు బాగా అర్థ మైంది.

తీరా తెలిసిందేంటంటే ఆ యువతీయువ కులు భార్యాభర్తలనీ వారు కలహించుకునేది ఎవరు వంట చేయాలో అనే అతి చిన్న విష యానికేనని తెలిసిన అప్పారావుకు మైండ్ కాస్త బ్లాంక్ అయినంతపనైంది.

ఓరినాయనో ఇంకోసారి పొరపాటున కూడా భారాభర్తల మధ్య తలదూర్చకూడదు. అనుకుని ఆ విధంగా అక్కడికక్కడే అప్పటి కప్పుడే భీష్మ ప్రతిజ్ఞ చేసుకున్నాడు.

మర్నాడు ఆ సంగతి విన్న అప్పారావు స్నేహితుడు సుబ్బారావు పడి పడి నవ్వాడు.

"ఒరేయ్ అప్పారావ్. నేను చెప్పాను కదరా. ఈ రోజులలో ఎవరినీ అయ్యోపాపం అన వద్దనీ. విన్నావా? వినవు. ఎందుకు వింటావు? నీకిది జరగాల్సిందేలేరా! అంటూ పడి పడి నవ్వాడు.

మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకేడ్చినట్లు అప్పారావు కూడా అతని నవ్వు చూచి ఫీలైనాడు. ఫీల్ అయినా సరే తను నమ్మిన సిద్ధాంతానికే కట్టుబడు ఉంటా నని 'సీల్' అయ్యాడు. అనగా ఫిక్స్ అయ్యాడు.

✦ ✦ ✦

"ఏమండీ!... ఇంట్లో సరుకులు నిండు కున్నాయి. పదండి అలా సూపర్ మార్కెట్ దాకా వెళ్ళి వద్దాం." అని అడిగిన భార్య మాట కాదనలేక గుమ్మం బయటకు అడుగేయ బోయాడు.

అంతలో ఎవరో 'హచ్'మని తుమ్మారు.

'అయ్యో ఏం కొంపమీదకు వస్తుందో పోయి పోయి ఈయనగారితో బయలు దేరుతున్నా.' అని మనసులో అనుమానంతోనే అడుగేసింది అప్పారావు భార్య అనసూయ.

అరగంట పైగా షాపింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుని ఇక తిరిగి వెళ్దామనే సమ యంలో జరిగిందో సంఘటన.

అప్పారావుకు అయ్యోపాపం అనిపించే విష యమున్న సంఘటన.

ఎవరో ఓ యువతిని అందరూ కలిసి నానా మాటలంటున్నారు. ఆమె వాళ్ళ మాటలకు మౌనంగా నిలబడిపోయింది.

అది చూచిన అప్పారావు ఎప్పటిలానే అయ్యోపాపం అనుకుంటూ ఎగేసుకొని–"ఏం జరిగిందీ?" అంటూ వాళ్ళ మధ్యకు దూరి పోయాడు.


"ఏం జరిగిందా? ఈ అమ్మాయి ఓ పెద్ద కిలాడీ మాష్టారూ. మా కళ్ళు కప్పి చూడండి ఎన్ని వస్తువులు కొట్టేసిందో. అన్నాడు క్యాషి యర్.

ఆమెను ఎగాదిగా చూచిన అప్పారావుకు మనసులో అయ్యోపాపం అనిపించింది.

"అబ్బే మీరు పొరబడ్డారు. ఆ అమ్మాయి నాకు బాగా తెలుసు. నన్ను నమ్మండి. ఈమెను ఎన్నో ఏళ్ళుగా ఎరుగుదును. ఏదో పొర బాటున అలా జరిగుండవచ్చు. అని సర్దిచెప్పి ఆమెకు సర్టిఫికెటిచ్చి పంపాడు అప్పారావు.


అంతే!... అది చూచిన అతని భార్య అన సూయ అసూయతో...ఆయాసంతో.... ఆవేశంతో.... "ఎవరా ఆ అమ్మాయి? ఆమెకు మీకు ఏంటా సంబంధం?" అంటూ సూపర్ బజార్ అని కూడా చూడకుండా సర్ఫ్ అవ సరం లేకుండా సుబ్బరంగా ఉతికారేసింది.

అయ్యోపాపం అనుకున్నారు అది చూచిన వారంతా నవ్వుకుంటూ.





కథ రాహుకేతువులు



జీడిగుంట నరసింహమూర్తి

ఫోన్ రింగవుతోంది.

పరుగులాంటి నడకతో వెళ్ళి తీశాను.

"అవునండీ..."

"అవునండీ..."

"అవునండీ..."

అవతల ఆ పెద్దమనిషి ఊపిరి ఆడనీయకుండా ప్రశ్నల మీద ప్రశ్నలు సంధిస్తున్నాడు.

ఇంతలో ఫోన్ కట్టయింది.

మళ్ళీ రింగ్ చేస్తాడేమోనని చాలాసేపు చూశాను. అటువంటి ఛాయలేమీ కనిపించలేదు నాకు.

"ఎవరండీ ఆ ఫోనులో?" అడిగింది మా ఆవిడ.

"ఎవరో పెళ్ళివారులేవే! లైన్ కట్టయింది" అన్నాను విసుగ్గా.

"అయ్యో! ఇదెక్కడి చోద్యం అండీ. అలా వెర్రిమొహం వేసుకుని కూర్చోకపోతే మీరు చేయొచ్చుగా? ఇలా మీ మూర్ఖత్వంతో ఎన్ని పెళ్ళి సంబంధాలు పోగొడతారు?" అంటూ విరుచుకుపడింది తను.

అవున్నిజమే. మగ పెళ్ళివారమని భీష్మించుక్కూర్చుంటే సంబంధాలు తన్నేసినా, తన్నేస్తాయని ఆ నెంబరాయనకు నేనే రింగ్ చేశాను.

"ఏమిటో చెప్పండి!" అన్నారెవరో అవతలి ప్రక్కనుండి.

"ఏం లేదండీ! ఇందాక మీరే అనుకుంటూ నేను ఫోను చేశారు. ఇంతలో లైను కట్టైయింది" అన్నాను.


"అవున్లేండి! మా ఇంటికెవరో చుట్టాలొచ్చారు.... అందుకే లైను కట్ చేశాను" అంటూ సంస్కారహీనుడై మళ్ళీ ఫోన్ కట్ చేసేశాడు.

ఆ వ్యక్తి తనొక ఆడపిల్ల తండ్రినని మగ పెళ్ళివారితో మర్యాదగా మాట్లాడాలని ఏ మాత్రం తెలియని మూర్తీభవించిన మూర్ఖుడని అర్థమయ్యింది.

ఎవరో అన్నట్లు ఈ రోజుల్లో మగ పెళ్ళివారు మెగాపెళ్ళి వారిలా ఉండాల్సింది పోయి మూగ పెళ్ళివారిలా మారిపోతున్నారు. అలాగే ఇది మా పరిస్థితి. మా ఆవిడ బలవంతం మీద చచ్చినట్లు మళ్ళీ నేనే ఇంతకు ముందాయనకు ఫోను చేయాల్సి వచ్చింది.

"ఓహో మీరా? మీ గురించి ఆత్రేయపురం టీచరెవరో చెపితే తెల్సింది మీ అబ్బాయి పెళ్ళికి ఎదిగి ఉన్నాడని. అది సర్లేండి. మీరూ టీచరేనటగా?ఇంకా ఎన్నేళ్ళు సర్వీస్ ఉంది?... రిటైరయితే పెన్షన్ ఏ మాత్రం వస్తుంది?... ఇంట్లో ట్యూషన్స్ చెపుతున్నారా?... అన్నట్టు





సొంతిల్లు గట్రా ఏమైనా ఉందా?... ప్రశ్నల పరంపర సాగుతూనే ఉంది. అదీ నా ఫోనులో.

ఆయన మాటల్లో తన గురించి గాని, తన కూతురి గురించి గాని ఒక్క ముక్కలేదు. నా ఫోను బిల్లు మాత్రం విష్ణుచక్రంలా తిరిగి నూటయాభైకి పైగా చేతి చమురు వదిలింది.

కొన్నాళ్ళుగా పెళ్ళి సంబంధాల గురించి మేము పడుతున్న టెన్షన్ చూస్తున్న మా పక్కింటాయన ఒక ఫోన్ నెంబరేదో తెచ్చి–

"మాష్టారూ ఈ నెంబరుకు ట్రై చేసి చూడండి" అంటూ ఇచ్చాడు.

ఏమో ఏ పుట్టలో ఏ పెళ్ళి కూతురు దాగుందో అనుకుంటూ ఆ నెంబర్ డైరీలో నోట్ చేశాను.

"అబ్బాయి అడ్డంగా ఎదిగిపోతున్నాడు. జుట్టూ ఊడిపోతోంది. మీకు మాత్రం వాడికి పెళ్ళి చెయ్యాలని శ్రద్ధలేదు. గుండెలమీద కుంపటిలా ఎన్నాళ్ళు భరిస్తామండీ? ముందా ఫోను నెంబరుకి ట్రై చెయ్యండి. ఊరికే కూర్చుని ఉండకపోతే..." అంటూ మా ఆవిడ మళ్ళీ సీరియస్‌గా అల్టిమేటమ్ ఇచ్చింది.

"నీ దుంప తెగిపోను అవతలి వాళ్ళు నా గొంతు వింటూంటేనే ఫోను పెట్టేస్తుంటే నేనేమి చేసేదే?" అంటూ గట్టిగా అరిచాడు.

ఎప్పటికప్పుడు అదృష్టం పరీక్షించుకునే దిశగా పక్కింటాయన ఇచ్చిన ఫోను నెంబరుకు రింగ్ చేశాను దడదడలాడుతున్న చేతులతో.

"మీరు పెళ్ళి సంబంధం కోసం మాట్లాడాలనుకుంటే నేను వేసే ప్రశ్నలకు ముక్కుసూటిగా సమాధానం చెప్పండి" అని అవతలి నుండి వినబడింది.

ఇదేదో గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేస్తుంటే సెల్‌ఫోన్లు అవతలి వాళ్ళు ఇంగ్లీషులో అయితే ఒకటి నొక్కండి. తెలుగులో అయితే రెండు నొక్కండి. అని సెల్‌ఫోన్‌లో సమాచారం అడుగుతున్నట్లుగా ఉంది.

"అవేంటో అడిగి తగలడండి" అని అందామనుకుని సంస్కారం అడ్డొచ్చి...

"సరే చెప్పండి" అన్నాను.

యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ..." అని టీవీలో యాంకర్ అడుగుతున్నట్లుగా అవతలి వ్యక్తి ప్రశ్నలు వెయ్యడం మొదలెట్టారు.


"మీ అబ్బాయి సాఫ్ట్‌వేర్ ఇంజనీరేనా?... సాఫ్ట్‌నేచరేనా?...ప్రమోషన్ ఎప్పుడొస్తుంది?... ప్రస్తుతం ఏడాదిలో కనీసం పది లక్షలయినా జీతం వస్తుందా?... అబ్బాయి పేర మీద సొంతిల్లు అంటూ ఉందా?... ఇంకా అబ్బాయికి వేరే బాదరబందీలు ఉన్నాయా?...

పర్వాలేదు. రేపటి వరకు టైం ఇస్తున్నాను. బాగా ఆలోచించుకుని చెప్పండి. అన్నట్టు మా అమ్మాయి గురించి చెప్పలేదు కదూ! చదువు బాగా చదివించాను. కానీ తను ఛస్తే ఉద్యోగం చెయ్యదు. మీ అబ్బాయి, మా అమ్మాయి కోరికలు పూర్తి స్థాయిలో తీర్చగలిగే స్థోమత ఉంటేనే నన్ను కాంటాక్ట్ చెయ్యండి. ఏ మాత్రం తేడా పాడా వచ్చినా కూడా సంబంధం కాన్సిల్" అన్నాడు. ఆయన ఫోను గొంతు నొక్కేస్తూ.

"ఇంకానయం వాళ్ళ సంబంధాన్ని మొత్తం మా అబ్బాయే పోషించాలన్నాడు కాదు. దరిద్రుడు..." అని మనసులో తిట్టుకున్నాడు.

డైరీలో రాసుకున్న సంబంధాలన్నీ ఒక్కటొక్కటిగా తుస్సుమంటున్నాయి.

ఇంకా చివరగా ఒక్క ఫోన్ నెంబర్ మాత్రమే



మిగిలి ఉంది.

దీనితో తాడోపేడో తేలిపోవాలి. అనుకున్నాను.

రాత్రి నిద్రపోయానన్న మాటే కాని అన్నీ పెళ్ళి సంబంధాలకు సంబంధించిన కలలే. ఆయనెవరో ఒకాయన మాకు తల్లిదండ్రులున్న సంబంధం దొరికితేనే అబ్బాయికి పిల్ల ఇస్తామండీ అని అంటూంటే ఆయన ఔదార్యానికి నేనూ, మా ఆవిడ మురుసు ముక్కలయి పోయామట. పెళ్ళయ్యాక మా ఆవిడ ఆ ఇంట్లో వంటమనిషిగాను, నేను సర్వెంటుగానూ పని చేయాల్సి వచ్చిందిట. తల్లిదండ్రులున్న సంబంధమే కావాలి అన్న మాటల వెనుక ఇంత గూఢార్థం ఉందా అని తెలిసి భయోత్పాతంతో వణుకుతూ కళ్ళు తెరిచి చూశాక... హమ్మయ్యా ఇదంతా కలా అని అనుకున్నాను.

డైరీలోని చివరి నెంబరుకు ఫోన్ చేశాను.

ఆయనెవరో తనను తను పరిచయం చేసుకున్నాడు.

పిల్లకు మేనమామ, మేనత్తని, తన బావగారు 'పిల్ల తండ్రి రాహుకేతువులు, కుజదోషం ఉన్న సంబంధాలను ససేమిరా ఒప్పుకోడని ఈ విషయాలు ఎవ్వర్నీ బాధ పెట్టడం ఇష్టం లేక పెళ్ళి సంబంధాలను స్క్రీనింగ్ చేసే బాధ్యతను అప్పగించాడు.

ఆ తర్వాత ఆయనే విడమరచి చెప్పాడు.


"మా బావగారి దృష్టిలో రాహుకేతువులంటే అబ్బాయి తల్లిదండ్రులని, కుజదోషం అంటే ఆడపడచు అనిట. వీళ్ళు లేని ఇంట్లోనే పిల్లనివ్వాలని పట్టుపట్టి అటువంటి సంబంధాలకోసం ఎదురు చూస్తున్నాడు. ఇప్పుడర్థమైందా?" అంటూ ఆయన పకపకా నవ్వేశాడు ఫోన్లో.

నా తల గిర్రున తిరిగిపోయినట్లయింది.

పోతులూరి వీరబ్రహ్మంగారు జరుగబోయేవి చాలా రాశాడన్నారు. కాని భవిష్యత్తులో మగపిల్లల తల్లిదండ్రుల 'ఖర్మ' ఇలా కాలిపోతుందని ఎందుకు రాయలేదో?

పిచ్చిపిచ్చిగా గొణుక్కుంటూ ఇక ఈ డైరీలు పని లేదనుకుని విరక్తిగా రోడ్డు మీదకు విసిరేశాను.





అచ్చ తెలుగు కమెడియన్ - శ్రీలక్ష్మి

-శ్రీనివాసరావ్ వైద్యుల

"కుర్రాడెవడండీ! చాకులా వున్నాడు?"

"ఏమన్నారు బాబూ! చాకులా వున్నాడు. అన్నావా..." ఇంటికొచ్చిన అతిథి ఆశ్చర్య పోయాడు. 'చాకులా వున్నాడు" అనటంలో వింతేముంది అనుకొని.

"అవునమ్మా! కుర్రాడెవడు? చాకులా వున్నాడు" అన్నానంతే!" అన్నాడు మళ్ళీ.

అంతే!

శ్రీలక్ష్మి కళ్ళలో నీళ్ళు తన్నుకొచ్చాయి.

ఏనాడో పోయిన ఆమె కన్నకొడుకు చిట్టి గుర్తొచ్చాడు. ఎదుటి వ్యక్తిలోనే తన చిట్టిని చూసుకొంది. ఇక ఆగలేకపోయింది. తన మాతృప్రేమ ఉప్పొంగగా...

"బాబూ చిట్టీ! అంటూ పరుగు పరుగున వచ్చి ఆ ఆగంతకుడిని అమాంతం వాటేసుకుంది.

"మీ చిట్టికూడా ఇలాగే... కుర్రాడు చాకులా వున్నారు అనేమాట వాడేవాడు నాయనా." అంటూ గట్టిగా దగ్గరకు తీసు కొంది.

భర్త బ్రహ్మానందం నెత్తి బాదుకుంటున్నాడు.

పక్కింటి కుర్రాళ్ళు చంద్రమోహన్, రాజేంద్ర ప్రసాద్ బ్రతుకుజీవుడా అనుకొంటూ అమాం తం లేచిపోయారు. ఐమీన్... పారిపోయారు.

కౌగిలిలో ఇరుక్కున్న పెద్దమనిషి "భలే ఛాన్సులే" అనుకుంటూ తన్మయత్వంతో తల మునకలవుతున్నాడు.

ప్రేక్షకులం మనం ఆ దృశ్యం మళ్ళీ మళ్ళీ గుర్తుతెచ్చుకుంటూ అప్పుడప్పుడూ తెలుగు టి.వి. ఛానెళ్ళ పుణ్యమా అని ఆ సినిమా దృశ్యాలు చూస్తూ నేటికీ పులకించిపోతూనే వున్నాము.

✦✦✦

తెలుగు కామెడీ నటులకు తలుచుకోగానే వెంటనే స్ఫురించేపేర్లు రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, అల్లురామలింగయ్య వగైరా మగ సెలెబ్రిటీస్ తప్ప ఆడపేర్లు అసలే మాత్రం గుర్తుకురావు మనకు.

కారణం తమ అందమైన ముఖార విందాల్ని వికారంగా మార్చుతూ కామెడీ చేయ డానికి సుకుమారులు, సున్నితమనస్కులైన నాజూకు స్త్రీలు ఇష్టపడరు. అందుకే మనకు లేడీ కామెడియన్స్ తక్కువున్నారు.

కమెడియన్స్ సయ్యద్ జాఫ్రీ, బహుశ ఆ లోటు పూడ్చడానికనుకొంటా. మన చిత్రసీమ కు భగవంతుడు పంపిన హాస్యబాంధవి శ్రీలక్ష్మి!

అలనాటి అందాలహీరో అమర్‌నాథ్ గారాలపట్టి, ద్వితీయ తనయ తన అద్వితీయ ప్రతిభతో తెలుగు చిత్రసీమలో ఓ వెలుగు వెలిగిన నిన్నటితరం కామెడీ క్వీన్- శ్రీలక్ష్మి!

మరపు మానవ సహజమూ అయినా శ్రీ లక్ష్మి విషయంలో మరపు క్షమార్హం కాదు.

నేటి ప్రేక్షకులు సైతం తమ బాధలు, కష్టాలు తాత్కాలికంగా మరచి సినిమా చూస్తు న్నంతసేపూ హాయిగా నవ్వు కోగలగిన, కలకాలం గుర్తుంచుకోదగిన హాస్యనటన ఆమె స్వంతం. అందుకే ప్రస్తుత తరానికి ఓ ప్రేక్షకు నిగా గుర్తుచేసేదే నా యీ చిన్న ప్రయత్నం.



జీవిత విశేషాలు:

అసలు పేరు	:	మానాపురం లక్ష్మి
పుట్టింది	:	జూలై 20, చెన్నైలో
తల్లిదండ్రులు	:	సరళాదేవి, అమర్‌నాథ్
స్వంత ఊరు	:	కళలకు కాణాచి రాజమహేంద్రి
చదువు	:	ఇంటర్‌మీడియెట్
తొలిచిత్రం	:	స్వర్గం, నటిగా. నివురు గప్పిననిప్పు, హాస్యనటిగా.
మొత్తం చిత్రాలు	:	ఇప్పటిదాకా 500 పైగానే.

కథానాయకిగా చేసిన చిత్రాలు : పుణ్య భూమి కళ్ళు తెరిచింది. (తెలుగు), స్వర్ణకు





జాగిజిగిరైల్ (తమిళం), జంబులింగం (మళయాళం), పౌరుషం, సముద్రం (మళయాళం).

ఏఎన్నార్, ఎన్టీఆర్‌లు, సమకాలికులు. వాళ్ళవల్లే సూపర్‌స్టార్ కాదగిన అలనాటి ప్రఖ్యాత హీరో అమర్‌నాథ్.

కానీ, విధి వక్రించి అవకాశాలు అడుగంటగా స్వంతసినిమా తీసి పూర్తిగా నష్టపోయి అప్పులపాలయ్యాడు. పూర్తిగా కృంగిపోయి జబ్బుపడ్డాడు. నిలువనీడ లేని పరిస్థితులలో భార్యాబిడ్డలతో తన మకాం హైదరాబాద్‌కు మార్చాడు.

మొత్తం తొమ్మండుగురు సంతానంతో అద్వితీయ రత్నం, ద్వితీయ తనయ శ్రీలక్ష్మి అప్పటికే ఇంటర్‌మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రీలక్ష్మికి ఇంటి పరిస్థితులు క్షుణ్ణంగా అర్థమయ్యాయి.

తండ్రి అమర్‌నాథ్‌ను ఎట్టకేలకు ఒప్పించి తల్లి వెంటరాగా తెలుగు చిత్రసీమలో తగిన అవకాశాలు కోసం చైన్నై చేరింది. అచ్చ తెలుగమ్మాయి శ్రీలక్ష్మి!

✦✦✦

చైన్నెలో... ఓరోజు...

శంకరాభరణం షూటింగ్ జరుగుతోంది.

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వ బాధ్యత వహించి షాట్ తీస్తున్నారు.

అయితే ఆయన మదిలో తన తదుపరి చిత్రం 'శుభోదయం' పై కూడా దృష్టి సారించాడు. హీరోయిన్‌గా కొత్త అమ్మాయి కోసం చూస్తున్నారు.

శ్రీలక్ష్మిని గురించి విని ఆయన ఆమెను పిలిపించి మాట్లాడారు. అమర్‌నాథ్‌గారి అమ్మాయని తెలిశాక ఆమెలో ఏక్టింగ్ టాలెంట్ తప్పకుండా వుంటుందని భావించి సెలెక్ట్ చేసుకొంటానన్నారు. బాపుగారు కూడా ఆమె ఫోటోలు చూసి 'వంశవృక్షం' సినిమాలో అవకాశమిద్దామనుకొన్నారు.

కానీ... విధి వక్రించింది.

తండ్రి అకాల అనారోగ్యం... మరణం శ్రీలక్ష్మిని కృంగదీసి హైదరాబాద్‌కే పరిమితం చేశాయి.

కొన్నాళ్ళకి మళ్ళీ హైదరాబాద్ నుండి చెన్నై చేరినా శ్రీలక్ష్మికి అవకాశాలు చేజారిపోయాయి.

యావత్ కుటుంబం చెన్నై షిఫ్ట్ అయింది. తన కష్టార్జితమే కుటుంబం మొత్తాన్ని ఆదుకోవాల్సిన పరిస్థితి. చిన్నాచితక వేషాలు, వెయ్యి, రెండువేల పారితోషికం... ఇలా సాగుతోంది శ్రీలక్ష్మి జీవితం.

'గోపాలకృష్ణుడు' సినిమా షూటింగ్ జరుగుతోంది. హీరో అక్కినేని ఒక పాటలో పల్లవికో పిల్లతో కనిపిస్తాడు. ముగ్గురమ్మాయిలు సెలెక్ట్ అయ్యారు.

ఇంకో అమ్మాయికోసం వెతుకులాట... అక్కినేనికి శ్రీలక్ష్మి విషయం తెలిసి అమర్‌నాథ్‌గారి అమ్మాయి కదా, సహాయపడ్డట్టుంటుంది, సెలెక్ట్ చెయ్యమన్నారు. పంజాబీ డ్రెస్‌లో ఓ పల్లవిలో తళుక్కున మెరిసింది శ్రీలక్ష్మి. ఆ తర్వాత మళ్ళీ ఖాళీ!

అయితే...

అప్పుడే మొదలైంది శ్రీలక్ష్మి కామెడీ ప్రస్థానం.

డైరెక్టర్ కె.బాపయ్య కృష్ణతో 'నివురుగప్పిన నిప్పు' సినిమా తీస్తున్నారు.

శ్రీలక్ష్మి గురించి ఆనోటా ఈ నోటా విని తన చిత్రంలో నగేష్ ప్రక్కన కామెడీ వేషం ఆఫర్ చేశారు. శ్రీలక్ష్మిని పిలిపించి అడిగారు. తడబడుతూ చెప్పింది తనకు కామెడీచేయడం రాదని, నగేష్ ప్రక్కన అసలే చెయ్యలేనని.

బాపయ్య అందుకొప్పుకోలేదు. చెయ్యలేననే మాట ఆర్టిస్ట్ నోటివెంట రాకూడదని, డైరెక్టర్‌గా తాను చెప్పింది చేస్తే చాలని.

శ్రీలక్ష్మికి నచ్చచెప్పి ఒప్పించి... యాక్ట్ చేయించారు. సినిమా హిట్ కాకపోయినా శ్రీలక్ష్మి పాత్ర సూపర్‌హిట్ అయింది.

తెలుగు తెరకు ఓ కొత్త కమెడియన్ దొరికింది. ఆ తర్వాత జంధ్యాల దర్శకత్వం వహించిన 'రెండురెళ్ళు ఆరు'లో అవకాశం కమెడియన్‌గా. ఈ సినిమాలో శ్రీలక్ష్మి తమ్ముడు రాజేష్ హీరో అవడం ఒక విశేషం. అప్పట్లో రాజేష్ ఒక అప్‌కమింగ్ యంగ్‌హీరో!!

సినిమా షూటింగ్ మొదలైంది.

సుత్తివేలుతో రెండేసీన్లు... అనుమానపు మొగుడైన సుత్తివేలుని శ్రీలక్ష్మి తన అమాయకపు చేష్టలతో కంగారుపెట్టేయాలి. మొదటి

రెండురోజులూ షూటింగ్ గమనించిన జంధ్యాల శ్రీలక్ష్మి నటనకి మనసారా నవ్వు కొని సినిమాలో ఆమె సీన్లను పెంచి ఫుల్‌లెంగ్త్ లేడీ కమెడి యన్‌గా ప్రమోషనిచ్చారు. సినిమా పెద్ద హిట్ కాకపోయినా శ్రీలక్ష్మి పేరు నలు దిశలా మార్మోగిపోయింది.

ఇక శ్రీలక్ష్మి సినిమాలు ఉధృతం పెరిగింది.

అమరజీవి, శ్రీవారికి ప్రేమలేఖలు, రావూ గోపాల్రావూ, బాబాయ్-అబ్బాయ్, చంట బ్బాయ్, జయమ్ము నిశ్చయంబురా... ఇత్యాది సినిమాలు శ్రీలక్ష్మిని క్షణం తీరికలేని సూపర్ కామెడీ స్టార్‌ని చేశాయి. కానీ...

పారితోషికం ఈ రోజుల్లోలా రోజుకు లక్ష డిమాండ్ చేసే పరిస్థితి లేదప్పుడు. అయినా... ఒక సంవత్సరంలో 32 సినిమాలు విడుదల వటం ఆమె రికార్డు.

రేలంగినరసింహరావు, రాఘవేంద్రరావు, దాసరి, ఈవివి...దర్శకుడెవరైనాసరే... ఆమె కోసం ప్రత్యేకంగా ట్రాకులు వ్రాసేవారు. 'ది ఓన్లీ తెలుగు లేడీ' కమెడియన్ కదా!

తను ఓ కొవ్వొత్తిలా కరుగుతూ తన కుటుం బానికి కొండంత వెలుగును ప్రసాదించింది శ్రీలక్ష్మి. కేవలం తన సంపాదనతోనే ఆమె కుటుం బం నిలబడింది. తమ్ముడు రాజేష్ అకాల మరణం, మరో తమ్ముడి ఆత్మహత్య వెరసి కుటుంబంలోని విషాదాలన్నీ శ్రీలక్ష్మిని కృంగ దీసి విరక్తి కలిగించాయి. తను ఇక విరామం కోరుకుంది. వివాహం చేసుకుని జీవితంలో స్థిరపడింది.

కొన్నేళ్ళు విరామంలో చెన్నైలో కొన్ని టి.వి. సీరియల్స్‌లో నటించింది. అయిదారేళ్ళ క్రితం హైదరాబాద్‌కు షిఫ్ట్ అయి ప్రస్తుతం కొన్ని తెలుగు టి.వి. సీరియల్స్‌లో క్యారెక్టర్ రోల్స్‌తో కాలం గడుపుతోంది.


ఆమె స్థిరాస్థి చెన్నైలో కొద్దిపాటి ఇంటి స్థలం. చరాస్తి చిరునవ్వు, మంచితనం, హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్‌కు దూరంగా మణి కొండలో, ఒక చిన్న ఇంట్లో ఆమె ప్రస్తుత నివాసం.

తెలుగు ప్రేక్షకులు సదా గుర్తుంచుకొనే హాస్యనటి శ్రీలక్ష్మి.








తపస్స...స్
వీడి తపస్సుకి తమన్నా కూడానా!? హు...!
చాలా బాగుంది కదే...!
గుర్ర్ర్ర్ర్ర్

కథ వెనక తలరాతలు



ఎ.జయలక్ష్మిరాజు

ఓం నమశ్శివాయ... అమ్మంటే నాకిష్టం... స్నేహమేరా జీవితం... నిను వీడని నీడను నేనే.... ప్రేమించు కానీ నటించకు....నీ నోటి మాటే నీకు చేటు.... నాన్నా పందులే గుంపుగా వస్తాయి.... కాయ్ రాజా కాయ్....కట్నం అడిగే వాడు కుక్క.... నే ఆటోవాన్ని ఆటో వాన్ని... నిదానమే ప్రధానం!

"ఏమిట్రా సింగీ! ఆటోల వెనుకనున్న ఈ స్లోగన్లన్నీ అలా పలక మీద రాసుకుని మరీ మరీ చదువుకుంటున్నావు?" అడిగాడు శ్రీరంగం.

"నేను చాలా పుస్తకాల్లో పజిల్స్ చూశానన్నా! చాలా సామెతలున్న పుస్తకాలు, పెద్దబాలశిక్ష లాంటివన్నీ చదివాను కానీ ఈ వెనకాతల రాతలెందుకు రాశావో, నీ ఉద్దేశ్యమేమిటో అర్థం కావడం లేదు".

"అవన్నీ నా జీవితానికి సంబంధించినవేరా, సింగీ!" గట్టిగా నిట్టూర్పు విడిచాడు.


తుంపర్లు సింగినాదం మీద పడ్డాయి.

"అలాగా! ముక్కు తుడుచుకోన్నా! నిట్టూర్పుకు గాలి మాత్రమే బయటకు వచ్చేలా ప్రాక్టీస్ చెయ్యన్నా... జీవితానికి సంబంధించినవి డైరీలో కదా రాసుకోవాలి... వంద రూపాయిలిస్తే డైరీ కొనుక్కోవచ్చు... రాత్రి పూట పడుకొనే ముందు ఆ రోజు జరిగినవన్నీ ఎక్కించు కోవచ్చు గదన్నా. అయినా నువ్వు సదువుకున్నోడివి. నా యజమానివి. నీకు నేను సెప్పేటంతటోన్ని కాదు గదా!"

"అదేందిరా అలా మాట్లాడతావు. నిక్కర్లేసుకున్నప్పటినించి స్నేహం కోసం సినిమాలో ఇద్దరు హీరోల్లాగా పెరిగాము. నీ దగ్గర నాకు రహస్యాలేముంటాయి. అయినా నువ్వు నన్ను వదిలి వెళ్ళి దుబాయ్‌ని పిండేసి, నమిలేసి సంపాదించుకొస్తానని వెళ్ళిపోయావు. ఇన్నేళ్ళకు మళ్ళీ తిరిగొచ్చావు. మళ్ళీ నిన్ను చూస్తాననుకోలేదు". ముక్కు చీదాడు శ్రీరంగం.

భయపడి దూరం జరిగాడు సింగినాదం.

"డైరీ రాయకూడదురా సింగీ! రాసినా దాచేయాలి. అదెవరన్నా చదివితే బతుకు బస్టాండయిపోతుంది. అయినా డైరీలు రాసుకునే వాళ్ళంతా అమాయకులు. డైరీ చదివితే



అయిదు నిమిషాల్లో జీవితం అర్థమైపోతుంది. అదే నేనున్నాను చూడు. వెనకాతల రాతల్లో నాకు మాత్రమే అర్థమయ్యే స్లోగన్లు ఎలా బహిరంగంగా రాశానో చూడు. మీసాలు దువ్వుకున్నాడు శ్రీరంగం.

"ఓరినీయబ్బా! లేని మీసాలనెందుకు దువ్వుకుంటావు. పిచ్చి స్లోగన్లు ఆటోల వెనకల రాసుకుని వరల్డ్ రికార్డు సాధించినట్లు బిల్డప్పుడు నువ్వూ ..... "హె ... హె ... హె ... ఏమైనా నీకు నువ్వే సాటి. ఆటో వెనకాతల రాతలు చదివి అర్థంకాక, అర్థ చేసుకోవడానికి ప్రయత్నించి ... ప్రయత్నించి ... డిప్రెషన్‌లో కెళ్ళిపోయి మందులు మింగుతున్నారంట. ఒక సర్వేలో తేలిందంట.... అన్నా! అన్నా! ఆ చిదంబర రహస్యమేందో నాకు చెప్పన్నా! ప్లీజ్! చెప్పన్నా! అంటూ శ్రీరంగం కాళ్ళ దగ్గర చతికిలబడ్డాడు సింగినాదం.

"నీకు చెబితే అతి రహస్యం బట్టబయలవుతుందేమోరా!"

"అందులో సందేహమే లేదన్నా! అహ... సందేహపడకన్నా! ఆటో వెనకాతల రాతలతో యాక్సిడెంట్లయిపోతున్నాయన్నా! ఏదో ఒక పరిష్కారమాలోచించి ప్రజలను కాపాడాలన్నా! పిడికిలి బిగించి దృఢంగా అన్నాడు సింగినాదం.

"నువ్వంత ఆవేశపడిపోనక్కర్లేదురా! వడ్ల గింజలో బియ్యపు గింజ అంతే!" మళ్ళీ నిట్టూర్పు విడిచి అన్నాడు శ్రీరంగం.

"వడ్లగింజలో బియ్యపు గింజ కాకుండా గోధుమ గింజ ఉంటుందా?...అయినా నీలో ఏదో కసి దాగుందన్నా! అదే నీచేత ఈ రాతలు రాయించింది". ఉద్రేకం నటిస్తూ అన్నాడు సింగినాదం.

"అవున్రా! కనిపెట్టేశావు! కసి తీర్చుకునే పద్ధతి తెలీక జుట్టు పీక్కుంటున్నాను ఇప్పటికీ! ఏదన్నా ఉపాయముంటే చెప్పరాదా!"


"కొట్టకుండా, తిట్టకుండా గొడవలు లేకుండా కసి తీర్చుకోవచ్చన్నా! నాకొకడు రెండు వేలు బాకీ పడ్డాడు. ఇవ్వనంటే వదిలేద్దును. కానీ అనడు. ఇస్తానంటాడు. కానీ ఇవ్వడు. అయిదేళ్ళు గడిచాయి. నాలో కసి పెరిగి .... ఒక మాస పత్రికకు జీవిత చందా వాడి పేరున కట్టాను. అంతే! వాడిప్పుడు శూన్యంలోకి పిచ్చి చూపులు చూస్తూ... వీధి అరుగు మీద కూర్చుని బెల్లంకొండ బంగారయ్య జపం చేస్తున్నాడు" పగలబడి నవ్వాడు సింగి.

"అతనెవరు? వాళ్ళింటి దేవుడా?"

"ఆ మాస పత్రిక ఎడిటరు. ఏదైనా మాస పత్రిక నడపాలని జీవితాశయమట. ఆ పత్రికలో తన దిక్కుమాలిన జీవిత చరిత్ర సీరియల్‌గా వేస్తాడు. మిగతా పేజీలన్నీ గజ్జిమందు, పేల మందు, పెట్టుబడి లేకుండా డబ్బు సంపాదించడమెలా ... ఇలాంటి ప్రకటనతో నిండిపోయి ఉంటుంది. జీవిత చందా కట్టిన వాళ్ళంతా ... కాదు... కాదు... సర్లేన్నా! టాపిక్ ప్రతీసారీ డైవర్టు అవుతోంది. చెప్పన్నా! వెనకాతల రాతల గురించి!"

ఓం నమశ్శివాయ...అమ్మంటే నాకిష్టం... స్నేహమేరా జీవితం...ఈశ్వరుడన్నా... అమ్మన్నా నాకిష్టం... నీతో స్నేహం చేశాను కదా! ఈ మూడింటికీ పెద్దగా చరిత్ర లేదురా! ప్రేమతో రాసుకున్నానంతే!"

